ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
అక్షరం
ADVERTISING HERE
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com
సుఖం
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
సోమవారం 2 జూన్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 71 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ
CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## నేడు పలు జిల్లాలకు వర్ష సూచన



## రేపటి నుంచి అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో
# స్లాట్ బుకింగ్‌తో రిజిస్ట్రేషన్ లు






హైదరాబాద్:- రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం తోపాటు కృత్రిమ మేధ ( ఎఐ) సేవలను ఉపయోగించుకొని ప్రజలకు మరింత సులువైన సమర్థవంతమైన సేవలను అందించబోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.

రాష్ట్ర వ్యాప్తంగా 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను ఇప్పటివరకు ప్రయోగాత్మకంగా రెండు విడతల్లో 47 చోట్ల స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలుచేయగా తాజాగా జూన్ 2వ తేదీ నుంచి మిగిలిన 97 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేస్తున్నట్లు తెలిపారు.

స్టాంప్స్ %డ% రిజిస్ట్రేషన్ అధికారులతో నేడు ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆస్తుల క్రయ విక్రయదారులకు సమయం ఆదా అయ్యేలా పారదర్శకంగా అవినీతి రహితంగా మెరుగైన సేవలు అందించేందుకు చేపట్టిన స్లాట్ బుకింగ్ విధానం వల్ల తాము అనుకున్న విధంగానే సత్ఫలితాలు వచ్చాయని, 94 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు.

మొదటి దశలో 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో ఏప్రిల్ 10 నుంచి ఇప్పటివరకు 30,592 డాక్యుమెంట్లు , రెండో దశలో 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మే 12 నుంచి ఇప్పటివరకు 14,099 డాక్యుమెంట్లు మొత్తం 45,191 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ జరిగాయని, స్లాట్ బుకింగ్ వల్ల మూడు వేల డాక్యుమెంట్లు ఎక్కువగా రిజిస్ట్రేషన్ జరిగాయని తెలిపారు.

ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలు, మనోభీష్టం మేరకే ఈ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకొని అమలుచేస్తుందన్నారు. అంతిమంగా ప్రజలకు సంతృప్తికర సేవలు అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో స్లాట్ బుకింగ్ విధానంతో పాటు కృత్రిమ మేధ ( ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ -ఎఐ) అనుసంధానంతో కూడిన చాట్‌బాట్ %-% మేధ 82476 23578 వాట్సాప్ నెంబర్ ను అందుబాటులోకి తీసుకువచ్చామని మంత్రి వెల్లడించారు. ఈ నూతన ప్రక్రియ వల్ల రిజిస్ట్రేషన్ చేసుకునే వారికి కలిగే సందేహాలు నివృత్తి అవుతాయని అంతేగాకుండా రిజిస్ట్రేషన్ ఆఫీస్ లొకేషన్, స్లాట్ బుకింగ్ ఖాళీల వివరాలు, సమయం అందుబాటు వంటి సమాచారం లభిస్తుందన్నారు.

## భద్రాచలం దేవస్థానంలో
# అన్యమత ప్రచారం



భద్రాచలం, జూన్ 1: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలోని శేష వస్త్రాల విక్రయ కౌంటర్‌లో అన్యమత ప్రచారం జరగడం కలకలం రేపుతోంది. వస్త్రాలు కొనుగోలు చేసే భక్తులకు ఇచ్చిన సంచిపై అన్యమతానికి చెందిన వాక్యాలు ఉండటం వివాదానికి కారణమైంది. గుంటూరుకు చెందిన మేళ్లచెరువు జనార్దనరావు అనే భక్తుడు ఆదివారం తమ కుటుంబ సభ్యులతో సీతారామచంద్రుల దర్శనం చేసుకున్నారు. శేష వస్త్రాల విక్రయ కౌంటర్‌లో రెండు చీరలతో పాటు ఇతర వస్త్రాలను కొనుగోలు చేశారు. కౌంటర్ నిర్వాహకులు వస్త్రాలను పెట్టి ఇచ్చిన సంచులపై అన్యమతానికి సంబంధించిన వాక్యాలు ముద్రించి ఉండటంతో జనార్దనరావు కుటుంబసభ్యులు అవాక్కయ్యారు.

ఈ ఘటనపై భద్రాద్రి దేవస్థానం ఈవో ఎల్.రమాదేవికి లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. ఘటన దురదృష్టకరమని, దేవస్థానంలో అన్యమత ప్రచారం జరకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. దీంతో ఈవో తమ సిబ్బందితో వెళ్లి తనిఖీలు నిర్వహించారు. కౌంటర్‌లో మరికొన్ని అన్యమత ప్రచార సంచులు కూడా లభ్యమైనట్లు సమాచారం. దీంతో కాంట్రాక్టరు ఎస్‌వీసీహెచ్ సుబ్బారావుకు నోటీసు జారీ చేసి 24 గంటల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిసింది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో
# కీలక పరిణామం

హైదరాబాద్, జూన్ 01: తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న రిటైర్డ్ ఐపీఎస్ అధికారి, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ) మాజీ ఓఎస్డీ ప్రభాకర్ రావు స్వదేశానికి తిరిగి వస్తున్నారు. జూన్ 5వ తేదీన ఈ కేసు వ్యవహారంలో విచారణకు హాజరవుతానని దర్యాప్తు బృందానికి ప్రభాకర్ రావు సమాచారం ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో పూర్తిగా సహకరిస్తానంటూ సుప్రీంకోర్టుకు ప్రభాకర్ రావు అండర్ టేకింగ్ లెటర్ రాసిచ్చినట్లు సమాచారం. వన్ టైం ఎంట్రీ పాస్ పోర్ట్ అందిన వెంటనే ఇండియాకు ప్రభాకర్ రావు బయలుదేరినట్లు తెలుస్తోంది.

సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రభాకర్ రావు అమెరికా నుండి భారత్‌కు తిరిగి వస్తున్నారు. పాస్ పోర్ట్ అందిన మూడు రోజుల్లో ఇండియాకు రావాలని ఇప్పటికే ప్రభాకర్ రావును సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. గత 14 నెలలుగా ప్రభాకర్ రావు అమెరికాలోనే తల దాచుకుంటున్న



## సత్వరమే 'స్థానిక'
# ఎన్నికలు జరపాలి
### అప్పుడే క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం
### మీనాక్షికి స్పష్టం చేసిన కాంగ్రెస్ నేతలు

హైదరాబాద్, జూన్ 1 : క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ బలోపేతం కావాలంటే త్వరితగతిన స్థానిక సంస్థల ఎన్నికలు జరపాల్సిందేనంటూ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కు ఆ పార్టీ ఎంపీలు, కంటెస్టెడ్ ఎంపీలు, వివిధ కార్పొరేషన్ల, సంస్థల చైర్మన్లు స్పష్టం చేశారు. అలాగే నామినేటెడ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, గ్రామ స్థాయి నుంచి టీపీసీసీ స్థాయి వరకూ కమిటీలు ఏర్పాటునూ పూర్తి చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలతో లక్షన్నర మంది వరకు పార్టీ నేతలు, కార్యకర్తలకు పదవులు




## మావోయిస్టులపై
# మారణహోమం ఆపాలి
### కార్పొరేట్లకు ఖనిజ సంపద దోచిపెట్టేందుకే 'కగార్'
### టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్
### ఆపరేషన్ కగార్ నిలిపివేతకు 14న లెఫ్ట్ పార్టీల ధర్నా
### మద్దతు ప్రకటించిన కాంగ్రెస్, బీఆర్ఎస్

హైదరాబాద్ , జూన్ 1 : మావోయిస్టులపై మారణ హోమం నిలిపివేయాలని టీపీసీసీ అధ్యక్షుడు బి.మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా ఆదివారం శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య



# కీర్తి కాదు.. స్ఫూర్తి
### మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంచడమే లక్ష్యం -మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొన్నది అందుకే!




హైదరాబాద్, జూన్ 1 : 'మా విజయం మాకోసం కాదు.. మాదేశంలో అణచివేతకు గురవుతున్న, ఎన్నో సమస్యలతో సతమతమవుతున్న మహిళా లోకానికి స్ఫూర్తి నింపడమే మా ఉద్దేశం..' అని మిస్ వరల్డ్ టాప్–3 రన్నర్‌లు చెబుతున్నారు. ఆఫ్రికా ఖండం నుంచి ప్రాతినిధ్యం వహించిన ఇథియోపియా ప్రతినిధి తొలి రన్నరప్‌గా, యూరప్ ఖండం నుంచి విజేతగా నిలిచిన పోలాండ్ సుందరి రెండో రన్నరప్‌గా, అమెరికా–కరేబియన్ ఖండం నుంచి గెలిచిన మార్టినిక్ ప్రతినిధి మూడో రన్నరప్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ప్రపంచ సుందరి కిరీటం దక్కకున్నా టాప్–4లో నిలవడన్ని గొప్ప విజయంగా భావిస్తున్నామని వారు చెప్పారు. ఆదివారం తమ అభిప్రాయాలను 'ఆంధ్రజ్యోతి'తో పంచుకున్నారు. మాతృ, శిశు ఆరోగ్యం.. నా ప్రాధాన్యం

మా దేశంలో ఆరోగ్యంపై మహిళలకు అవగాహన చాలా తక్కువ.

## రేపటి నుంచి అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో

# స్లాట్ బుకింగ్‌తో రిజిస్ట్రేషన్‌లు

గిఫ్ట్ డీడ్, సేల్ డీడ్ పై రిజిస్ట్రేషన్ ఛార్జీలు మార్కెట్ ధరలు తదితర అన్ని అంశాలపై ఈ ఎఐ చాట్‌బాట్ %-% మేధ ద్వారా సమాచారం తెలుసుకోవచ్చన్నారు. అక్రమాలకు చెక్ పెట్టేలా లే అవుట్‌లలో డబుల్ రిజిస్ట్రేషన్ జరగకుండా, రిజిస్ట్రేషన్ పూర్తయిన వాటి వివరాలు, పూర్తి కాని వాటి వివరాలు ఇటు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అటు బిల్డర్ లేదా డవలపర్ దగ్గర వివరాలు ఉండేలా డవలపర్ రిజిస్ట్రేషన్ మాడ్యూల్ ను త్వరలో తీసుకువస్తామని లిపారు. ఈ మ్యాడుల్ లో రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్ల వివరాలు రెడ్ కలర్ లో కనిపిస్తాయి.

స్లాట్ బుకింగ్ విధానం దృష్ట్యా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో పని భారం అధికంగా ఉన్న పఠాన్‌చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, ఇబ్రహీం పట్నం , సూర్యాపేట, జడ్చర్ల ,మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ మొత్తం తొమ్మిది చోట్ల అదనపు సబ్ రిజిస్ట్రార్‌తోపాటు సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు.

ఉదయం 10.30 గంటల నుంచి లంచ్ సమయాన్ని మినహాయించి సాయింత్రం 5 గంటల వరకూ స్లాట్ బుక్ చేసుకోవచ్చునని ప్రతి కార్యాలయంలో రోజుకు 48 స్లాట్‌లు బుక్ అవుతాయన్నారు.స్లాట్ బుకింగ్ చేసుకోని వారి కోసం ఏదైనా అత్యవసర సందర్భాలలో సాయంత్రం 5 నుంచి 5.30 గంటల వరకు ఐదు వాకిన్ రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపధ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.స్లాట్ బుకింగ్‌తోపాటు రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్-ఈ సంతకం ప్రవేశపెడుతున్నామని ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రయోగాత్మక అమలు చేస్తున్నామని త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని వెల్లడించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

విషయం విదితమే. మరోవైపు ఈ కేసులో ప్రభాకర్ రావు కీలక నిందితుడు కావడంతో.. అతడిని విచారిస్తే ఈ కేసు ఒక కొలిక్కి వచ్చే అవకాశముందని దర్యాప్తు బృందం భావిస్తుంది. ఆ క్రమంలో ప్రభాకర్ రావును విచారించేందుకు దర్యాప్తు బృందం సిద్ధమవుతోంది.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష పార్టీలకు చెందిన కీలక నేతలు, స్వపక్షంలోని అసంతృప్తి నేతల ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుర్తించింది. దీనిపై ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సెట్) విచారణకు ఆదేశించింది. ఈ విషయాన్ని ముందుగానే పసిగట్టిన రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావు అమెరికా వెళ్లిపోయినట్లు గుర్తించింది. ఇక ఈ కేసుతో ప్రమేయమున్న వారిందరిని ఇప్పటికే సిట్ అధికారులు అరెస్ట్ చేసి సమగ్ర విచారణ చేపట్టారు.

అందులో భాగంగా పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసులో కీలక నిందితుడిగా ప్రభాకర్ రావును సెట్ అధికారులు గుర్తించారు. అతడిని స్వదేశానికి తీసుకు వచ్చే ప్రయత్నాలు చేశారు. ఆ క్రమంలో అతడు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనను రేవంత్ రెడ్డి ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుందని ఆరోపించారు. అంతేకాదు.. ముందస్తుగా అరెస్ట్ చేయకుండా ఉండేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని తన పిటిషన్‌లో సుప్రీంకోర్టును ఆయన కోరారు.

దీంతో ఆయన పిటిషన్‌ను సుప్రీంకోర్టు జడ్జిలు జస్టిస్ బీవీ నాగరత్నమ్మ, జస్టిస్ సతీష్‌చంద్ర శర్మలు విచారించారు. విచారణకు వచ్చే వరకు ప్రభాకర్ రావుపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దని కోర్టు స్పష్టం చేసింది. స్వదేశానికి తిరిగి వచ్చేందుకు ఆయనకు పాస్ పోర్ట్ అందచేయాలంది. ఈ పాస్ పోర్టు అందిన మూడు రోజుల లోపు భారత్‌కు తిరిగి వచ్చి.. దర్యాప్తు అధికారి ముందు విచారణకు హాజరు కావాలని ప్రభాకర్ రావుకు స్పష్టం చేసింది. ఈ విచారణకు సహకరించాలని పిటిషనర్ ప్రభాకర్ రావుకు సూచించింది. దీంతో ప్రభాకర్ రావు స్వదేశానికి బయలు దేరుతున్నారు. జూన్ 5వ తేదీన ఆయన ఈ కేసు విచారణకు హాజరవుతున్నారు.

# మావోయిస్టులపై మారణహోమం ఆపాలి

విజ్ఞాన కేంద్రంలో జరిగిన రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, పౌర హక్కుల నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలకు కనీస మానవత్వం కూడా లేదని విమర్శించారు. ఛత్తీసగఢ్, జార?ండ్ రాష్ట్రాల్లోని అత్యంత విలువైన ఖనిజ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు ఆదివాసీలు, వారికి అండగా నిలిచిన మావోయిస్టుల నిర్మూలనకు కేంద్రం పూనుకున్నదని ఆరోపించారు. మావోయిస్టు సిద్ధాంతాలను తాను అంగీకరించకపోయినా, సమ సమాజ స్థాపన కోసం సర్వం తాగ్యం చేసిన నంబాల కేశవరావు మరణం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. వ్యక్తులను చంపగలరే గానీ, సిద్ధాంతాలను నిర్మూలించలేరని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పారని గుర్తు చేశారు. శాంతి చర్చల కమిటీ చేపట్టే కార్యాచరణకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉంటుందని మహేశ్ చెప్పారు. ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్‌ను ట్రంప్ జోక్యంతో నిలిపిన వారు దేశ పౌరులపై మారణ హోమం సాగిస్తున్నారని దుయ్యబట్టారు. ఎమ్మెల్సీ కోదండరామ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ మార్గంలోనే ఈ సమస్యలకూ పరిష్కారం దొరుకుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్‌కు తమ పార్టీ వ్యతిరేకమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తెలిపారు. మానవ హక్కుల వేదిక కన్వీనర్ జీవన్‌కుమార్ మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ నిలిపివేత కోరుతూ దేశంలోని ఆదివాసీ, దళిత, ప్రతిపక్ష ఎంపీలకు లేఖలు రాద్దామని ప్రతిపాదించగా, సభికులంతా అంగీకారం తెలిపారు. ఆపరేషన్ కగార్ నిలిపేయడంతోపాటు శాంతి చర్చలు జరుపాలని కోరుతూ 14న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద మహా ధర్నా చేపట్టాలని వామపక్ష పార్టీల తీర్మానానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు మద్దతు ప్రకటించారు. ఈ సమావేశానికి హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ అధ్యక్షత వహించారు.

చితాభస్మాన్నీ ఇవ్వలేదు

నంబాల కేశవరావు మృతదేహం ఇవ్వడానికి నిరాకరించిన కేంద్రం.. చివరకు ఆయన చితాభస్మాన్ని కూడా కుటుంబ సభ్యులు తీసుకోవడాన్ని నిరాకరించడం అమానుషమని పూర్వ విప్లవ విద్యార్థుల వేదిక సదస్సులో పాల్గొన్న వక్తలు పేర్కొన్నారు. 'సాయుధ విప్లవ పోరాటం- శాంతి చర్చలు' అనే అంశంపై జరిగిన సదస్సును సామాజిక వేత్త ఆచార్య హరగోపాల్ ప్రారంభిస్తూ రాజ్యం హద్దులు దాటినప్పుడు పౌర సమాజం గళం విప్పాలని హితవు చెప్పారు.

# కీర్తి కాదు.. స్ఫూర్తి

తీవ్ర అనారోగ్యం బారినపడేవరకు కూడా చికిత్స తీసుకోరు. దీనిపై అవగాహన కల్పిస్తున్నా. మాయా చారిటబుల్ సంస్థతో కలిసి ఐదేళ్లుగా పనిచేస్తున్నా. ఇప్పుడు సాధించిన విజయంతో మాతాశిశు ఆరోగ్యంతోపాటు మహిళా సమానత్వం, నిరుద్యోగం, డ్రగ్స్ వంటి ప్రధాన సమస్యలపైనా పనిచేసేందుకు సిద్ధమవుతున్నాను. ఈ పోటీలతో ఇథియోపియా పేరు ప్రపంచానికి తెలిసింది. నా దేశంతో పాటు ప్రపంచ మహిళలకు స్ఫూర్తి కలిగించడమే నా జీవిత లక్ష్యం.

- హసెట్ డెరేజీ, ఇథియోపియా

మా సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేస్తా..

పోలాండ్-భారత్ మధ్య ఎప్పటినుంచో మంచి సంబంధాలు ఉన్నాయి. అక్కడికి విద్య కోసం వచ్చే భారత విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతోంది. మా దేశంలో వందకుపైగా భారతీయ రెస్టారెంట్లున్నాయి. దానితో ఇక్కడ భారతీయ వంటకాలను చాలా ఆస్వాదించా. తెలంగాణ జానపదాలను తెలుసుకోవడం మా పర్యటనలో నాకు ఎక్కువగా నచ్చిన అంశం. నేను పోలాండ్ జానపద నృత్యకారిణిని. సెర్బియాలో జరిగిన అంతర్జాతీయ జానపద నృత్య పోటీల్లో మా దేశం నుంచి పాల్గొన్నాను కూడా. ఇప్పుడు లభించిన విసయంతో మా జానపదాలను ప్రపంచానికి పరిచయం చేస్తా.

- మాజా క్లాజ్డా, పోలాండ్

మా దేశం గురించి ప్రపంచానికి తెలిసింది

మార్టినిక్ అనే ఓ దేశం ఉందన్న విషయం ప్రపంచంలో చాలా మందికి తెలియదు. నేను మిస్ వరల్డ్ పోటీలకు వచ్చినప్పటి నుంచి చాలా మంది మా దేశం గురించి ఆన్‌లైన్ శోధించడం ప్రారంభించారు. మిస్ వరల్డ్‌లో 3వ రన్నర్‌పగా నిలవడంతో... ఇప్పుడు మా చిన్నపాటి ద్వీప దేశం పేరు ప్రపంచానికి తెలిసింది. నా దేశం కోసం నేను సాధించిన అతిపెద్ద విజయమిది. నేను చాలా గర్వపడుతున్నాను. కేవలం 1,100 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో, 3.5 లక్షల జనాభా ఉన్న చిన్న ద్వీపదేశం మాది. దేశం చిన్నదే కావచ్చు. కానీ పర్యాటకులకు ఆకట్టుకునే ఎంతో అందమైన దేశం. జలపాతాలు, బీచ్‌లు, ప్రకృతి అందాలు మాకు దేవుడిచ్చిన వరం. నా విజయంతో మా దేశానికి వచ్చే పర్యాటకుల సంఖ్య కచ్చితంగా పెరుగుతుంది.

- అరేలీ జోకిమ్, మార్టిని

# నాలాల్లో వరద సాఫీగా సాగాలి : ఏవి రంగనాథ్

వర్షాకాలం సీజన్ ప్రారంభం కావడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో వరద ముంచెత్తుతోందని నాలాల నుంచి వరద నీరు సాఫీగా సాగడంలేదన్నారు. తేలిక పాటి వర్షాలకే పరిస్థితి ఇలా ఉంటే.. కుండ పోత వర్షాలకు నానా అవస్థలు పడాల్సి ఉంటుందని వివరించారు.

ఈ సమస్యపై ఇరిగేషన్, జీహెచ్ ఎంసీ, మున్సిపల్ శాఖలలో నాలాల విభాగానికి చెందిన ఇంజినీరింగ్ అధికారులతో హైడ్రా కార్యాలయంలో శనివారం చర్చించారు. వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు, రహదారులు మునిగిపోకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని కమిషనర్ గుర్తు చేశారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు.

నాలాల సమస్య తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా సమస్య ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.నాలాలు కుంచించుకుపోవడం.. మధ్యలో ఆటంకాలు ఏర్పడినా, ఆక్రమణలకు పాల్పడినా ఆ వివరాలివ్వాలని కోరారు.

నాలాల కబ్జాలపై..ప్రజావాణిలో ఫిర్యాదులు చేయండి..

నాలాల ఆక్రమణలు, ఇబ్బందులపై ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరించాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. జూన్ నెలతో పాటు.. అవసరమైతే జులై నెలలో కూడా నాలాల సమస్యలపైనే ఫిర్యాదులు స్వీకరించి.. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.

ఓఆర్ ఆర్ పరిధిలో నాలాల కబ్జాలకు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా.. తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. నాలా ఆక్రమణకు గురైనట్టు రుజువు చేసే చిత్రాలు పాతవి, ప్రస్తుతానివి కూడా తీసుకువచ్చి ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే ఉపయుక్తంగా ఉంటుందని సూచించారు.

పార్కును కాపాడిన హైడ్రా..

మేడ్చల్ %-% మల్కాజిగిరి జిల్లా తూముకుంట మున్సిపాలిటీలోని గ్రామపంచాయతీ ప్రాంతంలో ఓ పార్కును కబ్జాల చెర నుంచి హైడ్రా కాపాడింది. దాదాపు 2 వేల గజాల విస్తీర్ణంలో ఉన్న పార్కును ఆ పక్కనే స్థలం ఉన్న వ్యక్తి కబ్జా చేశారంటూ నార్త్ పార్కు అవెన్యూ వెంచర్ ప్రతినిధులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో హైడ్రా ఈ మేరకు చర్యలు తీసుకుంది.

97, 108, 109 సర్వే నంబర్లలోని మూడున్నర ఎకరాలలో 10 ప్లాట్లతో 1997లో నార్త్ పార్క్ అవెన్యూ వెంచర్‌ను వేశారు. ఇందులో 2 వేల గజాల మేర పార్కుకు కేటాయించారు. ఈ పార్కు 27 సంవత్సరాలుగా కొనసాగుతోంది. ఆ పార్కు స్థలం తనదంటూ.. గతంలో ఉన్న ఈత కొలనుతో పాటు.. పార్కు ప్రహరీని కబ్జాదారుడు కూల్చేశాడని నివాసితులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు.

అప్పటి లే ఔట్ ప్రకారం.. అది పార్కు స్థలమే అని స్థానిక మున్సిపల్ అధికారులతో నిర్ధారించుకున్నాక హైడ్రా ఆక్రమణలను తొలగించింది. అందులో నిర్మించిన షెడ్డుతో పాటు.. చుట్టూ కబ్జాదారుడు ఏర్పాటు చేసిన ప్రహరీని కూడా తొలగించింది. పార్కు స్థలం లభించడంతో ప్లాట్ ఓనర్లు హర్షం వ్యక్తం చేశారు.




## నేడు పలు జిల్లాలకు వర్ష సూచన

హైదరాబాద్, జూన్ 1 : రాష్ట్రంలో సోమ, మంగళవారాల్లో పలు జిల్లాలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వర్ష సూచన చేసింది. కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. సోమవారం నారాయణపేట, వనపర్తి, గద్వాల, నల్లగొండ, వికారాబాద్, మెదక్, సంగారెడ్డి, జనగాం, ఖమ్మం జిల్లాల్లో కొన్ని చోట్ల మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం ములుగు, కొత్తగూడెం, యాదాద్రి, వికారాబాద్, నారాయణపేట, వనపర్తి, గద్వాల జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

## సత్వరమే 'స్థానిక'

# ఎన్నికలు జరపాలి

లభిస్తాయని.. కమిటీలు, నామినేటెడ్ పోస్టుల భర్తీతో లక్షలాది మంది నేతలు, కార్యకర్తలు కొత్త బాధ్యతలు చేపడతారని వివరించారు. దీంతో క్షేత్ర స్థాయిలో పార్టీ పుంజుకుంటుందని, ప్రభుత్వ పథకాలను, పార్టీ కార్యక్రమాలను చురుకుగా ప్రజల్లోకి తీసుకెళ్తారని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ బలోపేతంపై వరుస సమీక్షలు జరుపుతున్న మీనాక్షి.. ఆదివారం హైదరాబాద్‌లోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో పార్టీ ఎంపీలు, కంటెస్టెడ్ ఎంపీలు, వివిధ కార్పొరేషన్ల, సంస్థల చైర్మన్లతో ముఖాముఖి సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.

అయితే సైద్ధాంతిక పునాదులపై పార్టీ నిర్మాణం జరగాలని ఈ సందర్భంగా పలువురు చెప్పారు. ప్రభుత్వ పథకాల పట్ల ప్రజల్లో స్పందన ఎలా ఉందని.. అవి వారికి చేరుతున్నాయా అని మీనాక్షి నేతలతో ఆరా తీయగా.. పూర్తిస్థాయిలో పథకాలు అందకపోవడంతో ప్రజల్లో కొంతమేర అసంతృప్తి నెలకొందని పలువురు చెప్పినట్లు తెలిసింది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రభుత్వం ప్రజలకు తెలియజేయడంతో ఆ అసంతృప్తి తీవ్ర స్థాయికి చేరలేదని చెప్పినట్లు సమాచారం. లోక్‌సభ ఎన్నికల్లో ఓడిన పార్టీ అభ్యర్థులను.. ఓటమికి గల కారణాలను మీనాక్షి అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ ఓటు బ్యాంకు బీజేపీకి భారీ ఎత్తున బదిలీ కావడం వల్లే తాము ఓడామని వారు చెప్పినట్లు సమాచారం. ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రధాన ప్రత్యర్థి ఎవరంటూ పార్టీ ఎంపీలు, కంటెస్టెడ్ ఎంపీలు, కార్పొరేషన్ చైర్మన్లను మీనాక్షి ఆరా తీశారు. కాంగ్రెసకు బీఆర్ఎస్, బీజేపీలు ఎక్కడెక్కడ ప్రత్యామ్నాయంగా ఉన్నాయని అడిగారు. ఉత్తర తెలంగాణలో బీజేపీ, దక్షిణ తెలంగాణలో బీఆర్ఎస్ కాంగ్రెసకు ప్రత్యామ్నాయంగా ఉన్నాయని సదరు నేతలు చెప్పినట్లు తెలిసింది.

## మరో నాలుగు రాజన్న కోడెలు మృతి

**ఇప్పటి వరకు గోశాలలో17 జీవాల మృత్యువాత**

**500 పశువులకు ఎల్ఎస్ డీ టీకాలు**

**64 కోడెలను రైతులకు అందజేసిన కలెక్టర్ ఝా**



సిరిసిల్ల, జూన్ 1 : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం గోశాలలో కోడెల మృత్యుఘోష ఆగడం లేదు. ఆదివారం తిప్పాపూర్ గోశాలలో మరో నాలుగు కోడెలు అనారోగ్యంతో చనిపోయాయి. దీంతో చనిపోయిన జీవాల సంఖ్య 17కు చేరింది. అనారోగ్యం బారిన పడిన కోడెలకు చికిత్స అందించడానికి ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. గోశాలలో సామర్థ్యానికి మించి కోడెల సంఖ్య పెరిగిపోవడంతో ఆదివారం కలెక్టర్ సందీపకుమార్ ఝా పర్యవేక్షణలో జిల్లాలోని రైతులకు 64 కోడెలను పంపిణీ చేశారు.

కోడెల మృతి, అనారోగ్యం బారిన పడిన కోడెలకు అందిస్తున్న చికిత్సపై జిల్లా పశుసంవర్ధక శాఖ హెల్త్ బులెటిన్‌ను విడుదల చేసింది. వేములవాడ ఆలయానికి సంబంధించి తిప్పాపూర్ గోశాలలో ఉన్న కోడెల రక్షణకు పటిష్ఠ చర్యలు చేపట్టామని, కోడెలు పూర్తిగా ఆరోగ్యంగా అయ్యే వరకు వైద్య శిబిరం నిర్వహిస్తామని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. కలెక్టర్ అధ్యక్షతన కోడెల ఆరోగ్యాన్ని పరిశీలించి 500 పశువులకు ఎల్ఎసడీ వ్యాక్సిన్ వేశామని, అనారోగ్యంతో ఉన్న 20 పశువులకు ప్రత్యేక చికిత్స అందించామని తెలిపారు.గోశాలలో ఇప్పటి వరకు 17 కోడెలు అనారోగ్యంతో మరణించాయని మిగిలిన పశువులు ఆరోగ్యంగా ఉన్నాయని తెలిపారు.

# మిస్ వరల్డ్ పోటీలు సూపర్ సక్సెస్..

## హర్షం వ్యక్తం చేసిన మంత్రి జూపల్లి

హైదరాబాద్ వేదికగా తెలంగాణ పర్యాటక ప్రమోషన్ , సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించడమే లక్ష్యంగా నిర్వహించిన మిస్ వరల్డ్ 2025 పోటీలు విజయవంతం కావటంపై పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో, దిశానిర్దేశంతో అత్యంత ప్రతిష్టాత్మకమైన మిస్ వరల్డ్ వేడుకలను తెలంగాణలో ఘనంగా నిర్వహించడం గొప్ప విషయమన్నారు.

మిస్ వరల్డ్ ఈవెంట్‌ను అపూర్వ విజయంగా నిలిపిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. మిస్ వరల్డ్ సంస్థ, ప్రపంచ వ్యాప్తంగా పాల్గొన్న పోటీదారులు, అధికారులు, అవిశ్రాంతంగా శ్రమించిన బృందాలు, విభాగాలు సహాయకుల అసమానమైన అంకితభావం, సమన్వయంతో కృషి చేసిన వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.అన్ని ప్రభుత్వ విభాగాలు సమగ్ర కార్యాచరణ, సమన్వయంతో నిర్విరామంగా కృషి చేయడం వల్ల ఈ ఈవెంట్ ఇంత గ్రాండ్ సక్సెస్ అయిందని చెప్పారు. మీ అందరి సహకారంతో తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చెప్పగలిగామని పేర్కొన్నారు.సాంస్కృతిక వినిమయాన్ని ప్రోత్సహించే, తెలంగాణను ప్రపంచ స్థాయి గమ్యస్థానంగా నిలిపే అంతర్జాతీయ కార్యక్రమాలను నిర్వహించేందుకు తెలంగాణ రాష్ట్రం సదా సమాయత్తంగా ఉంటుందని మంత్రి పునరుద్ఘాటించారు. ఇదే అంకిత భావంతో తెలంగాణ పర్యాటకాన్ని మరింత ప్రమోట్ చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.2025 మిస్ వరల్డ్ విజేతకు మంత్రి జూపల్లి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఆత్మీయ అభినందన సభ ..








**బొగ్గుల వెంకటరామిరెడ్డి పద్మావతి దంపతులను ఘనంగా ఘన సన్మానం..**

**బొగ్గుల వెంకట్రామిరెడ్డి సేవలు అభినందనీయం..**

**వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 1 /వైరా (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థలో అసిస్టెంట్ ఇంజనీర్స్%డ% వర్క్ ఇన్స్పెక్టర్స్ అసోసియేషన్ లో బొగ్గుల వెంకట్రామిరెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సేవలు అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే మాలోతు రాందాసు నాయక్ అన్నారు.ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ అసిస్టెంట్ ఇంజనీర్స్ %డ% వర్క్ ఇన్స్పెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ బొగ్గుల వెంకటరామిరెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా యూనియన్ ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సభ ఘనంగా నిర్వహించారు.

అభినందన కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు గృహ నిర్మాణ సంస్థ యూనియన్ రాష్ట్ర నాయకులు ఉద్యోగులు రాష్ట్ర మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జ్ దయాకర్ రెడ్డి పాల్గొని పదవి విరమణ పొందిన బొగ్గుల వెంకటరామిరెడ్డి పద్మావతి దంపతులను ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ రాష్ట్ర యూనియన్ నాయకులు మాట్లాడుతూ గృహ నిర్మాణ సంస్థ లో బొగ్గుల వెంకటరామిరెడ్డి వర్క్ ఇన్స్పెక్టర్ గా అసిస్టెంట్ ఇంజనీర్ గా 41 సంవత్సరాల పాటు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి గృహ నిర్మాణ శాఖ యూనియన్ కు పేదలకు సేవలు అందించటం అభినందనీయమని అన్నారు. దాంతోపాటు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సంఘం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గువ్వా రవీందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వరావు పొంగులేటి క్యాంప్ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయులూరి వెంకటేశ్వర రెడ్డి పంచాయతీరాజ్ శాఖ ఎస్సీ వెంకట్ రెడ్డి %ంవ% కంది రవీందర్ రెడ్డి ఆర్ డ బ్ల్యూ ఎస్సీ శేఖర్ రెడ్డి యూనియన్ నాయకులు కే వెంకన్న లింగయ్య గౌడ్ భాస్కర్ రెడ్డి ఏపీ యూనియన్ నాయకులు లక్ష్మీనారాయణ కుమార్ రోశయ్య పోతురాజు శ్రీను చౌదరి ఆలీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్ర రాజశేఖర్ కట్ల రంగారావు శీలం వెంకట నర్సిరెడ్డి లైన్స్ క్లబ్ ప్రతినిధులు డాక్టర్ మురళి కృష్ణ లగడపాటి ప్రభాకర్ కట్టా కృష్ణార్జున రావు గృహ నిర్మాణ సంస్థ యూనియన్ నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి డిసిపి కరుణాకర్ కి తెలంగాణ పోలీసు సేవా పతకం












**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారుల, సిబ్బందికి తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహోన్నత, సేవా పతకాలను ప్రకటించింది. దానిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెద్దపల్లి మంచిర్యాల జిల్లా కి చెందిన అధికారుల, సిబ్బంది (07) ఏడుగురికి ఉత్తమ సేవ,సేవ పతకాలు పొందడం జరిగింది.

తెలంగాణ స్టేట్ పోలీస్ మహోన్నత సేవా పతకం పొందిన పోలీస్ వివరాలు శ్రీనివాస్ రావు ఏ ఎస్ ఐ రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్

లితెలంగాణ స్టేట్ పోలీస్ సేవా పతకం పొందిన పోలీస్ వారి వివరాలులి

1. పి కరుణాకర్ డిసిపి పెద్దపల్లి జోన్ రామగుండం కమిషనరేట్.
2. సిహెచ్ ప్రతాప్ ఏసిపి సిఏఆర్ బెల్లంపల్లి రామగుండం కమిషనరేట్.
3. పి సహదేవ్ సింగ్ ఎస్ఐ పోలీస్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ రామగుండం
4. ఎస్ సుధాకర్ ఏఎస్ఐ 1785 గోదావరిఖని టూ టౌన్
5. వి మల్లేశం ఏ ఎస్ ఐ 16 86 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ రామగుండం
6. ఎం సత్య హెడ్ కానిస్టేబుల్ 2603 (వర్టికల్స్) వన్ టౌన్ గోదావరిఖని పోలీస్ స్టేషన్. లు పతాకాలు సాధించడానికి ఎంపికయ్యారు.

## చిన్నారులను ఆశీర్వదించిన.. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 1/తల్లాడ (అక్షరంన్యూస్ )**

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోగుల రాఘవ ఉపేంద్ర దంపతుల కుమార్తెలు హేమశ్రీ, శిరీష ఓణీల వేడుక కార్యక్రమం మరియు చిరంజీవి ధనుష్ కుమార్ పంచకట్టు వేడుక కార్యక్రమం అన్నారుగూడెం గ్రామంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుల డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరై చిన్నారులను అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత,

తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దగ్గుల రఘుపతి రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దివెల కృష్ణయ్య, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు,జిల్లా యువజన నాయకులు రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, తాళ్ల జోసెఫ్, భూక్యా అంజయ్య, ఎర్రి కృష్ణారావు, గోవింద శీను, పొన్నం కృష్ణయ్య, యూత్ మండల ఉపాధ్యక్షుడు వారాల అజయ్, బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.



## యాదవ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలు అధిరోహించాలి..






**కూరాకుల నాగభూషణం యాదవ్.**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 1 ( అక్షరంన్యూస్)**

జూన్ 1 2025. శ్రీకృష్ణ యాదవ సేవా సమితి గుంటూరు వారి ఆధ్వర్యంలో గుంటూరులోని వివాహ కన్వెన్షన్ హాల్లో 10వ తరగతిలో 470 మార్కులకు పైగా వచ్చిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేసేందుకు మరియు భవిష్యత్తులో వారు మంచి కోర్సులు తీసుకొని ఉన్నత స్థానాలు అధిరోహించేందుకు కెరియర్ గైడెన్స్ సదస్సును ఏర్పాటు చేశారు.

ఈ సదస్సుకు తెలంగాణ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం యాదవ్, మాజీ మంత్రివర్యులు రఘువీరారెడ్డి యాదవ్, సిపిఐ పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ యాదవ్, ఆంధ్రప్రదేశ్ టూరిజం బోర్డ్ చైర్మన్ బాలాజీ యాదవ్, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్యాంప్రసాద్ యాదవ్ వారు ముఖ్య అతిథులుగా హాజరై యాదవ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాల అధిరోహించి అన్ని స్థానాల్లో యాదవులు ఉండే విధంగా అభివృద్ధి కావాలని పేర్కొన్నారు. అనంతరం ఒక్కో విద్యార్థిని అభినందిస్తూ నగదు బహుమతి కూడా అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యాదవ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కోడి లింగయ్య యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రబోయిన గోవిందరావు యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ మల్సూర్ యాదవ్, సీనియర్ నాయకులు పుచ్చకాయల కృష్ణ యాదవ్, పొదిల తిరుపతిరావు యాదవ్,

జంగాల రఘురాం యాదవ్ ఖమ్మం నుండి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో వైభవంగా రుద్రాభిషేకం



**. జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం పట్టణ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం ఉదయం 95వ మహాన్యాస పూర్వ ఏకాదశి రుద్రాభిషేకం ను ఆలయ వేద పండితులు భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు, శ్రీ సత్య సాయి సేవ సమితి యై టింకు లైన్ కాలనీ ఆధ్వర్యంలో జరిగిన రుద్రాభిషేక కార్యక్రమానికి స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు పంచామృతాలు బిల్వపత్రాలతో రుద్రాభిషేకాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిపి వెంకటస్వామి దేవాలయ కమిటీ నాయకులు నూక రమేష్ బుగ్గజి అమణి గంటి శ్రీనివాస్ రమాదేవి సదాశివరెడ్డి సీతారాం మహేందర్ రెడ్డి లక్ష్మణ్, అమాన గంటి వేణు మాధవ్, ఆమనగంటి శ్రవణ్ కుమార్ మంజుల పెద్దపెల్లి మంచిర్యాల జిల్లాలో శ్రీ సత్యసాయి సేవాసమితి భక్తులు నిర్వాహకులు పాల్గొన్నారు



# రాగూర్ వారి క్రాంతి జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 1/ వైరా (అక్షరంన్యూస్)**

రాగూర్ వారి క్రాంతి జూనియర్ కళాశాల

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. ఆదివారం వైరాలోని రాగూర్ వారి క్రాంతి జూనియర్ కళాశాలలో 2003-2005 సంవత్సరంలో హెచ్.ఈ.సి %డ% సిఈసి చదివి 20 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. దాదాపు 70 మంది విద్యార్థులు 15 మంది ఉపాధ్యాయులు ఆత్మియ సమ్మేళనంలో కలుసుకొని ఆనాటి మధుర స్మృతులను నెమరవేసుకోవడం జరిగింది. ఆనాడు ఉన్నత విలువలతో కూడిన ఉత్తమ విద్యను తమ గురువులు తమకి అందించడం వలనే నేడు విలువైన జీవితాలను కొనసాగిస్తున్నామని పూర్వ విద్యార్థుల తెలియచేశారు. శాస్త్రీయ భావాలతో జీవించేటట్లు గురువులు తమను బోధించారు అన్నారు. సమాజం పట్ల బాధ్యతతో కూడిన విద్యను ఆయుధంగా అందించారని గురువులను కొనియాడారు. గురువులు కూడా ఇలాంటి విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకొని 20 సంవత్సరాల తర్వాత ఇలా కలవడం మాకు చాలా సంతోషంగా ఉందని తెలియచేశారు. అనంతరం గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాగూర్ విద్యా సంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, చైర్మన్ వాసిరెడ్డి సునీత, సంక్రాంతి భాస్కరరావు, షేక్ మహమ్మద్ రఫీ, బోడపట్ల రవీందర్, పారుపల్లి చంద్రశేఖర్ బాబు, గుడిమెట్ల మోహన్ రావు, ఎన్. లింగారావు, వినోద్, చింతనిప్పు కృష్ణారావు, నాగలక్ష్మి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులు సాంస్కృతిక పోటీల్లో రాణించాలి.







## జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ .

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూన్ 1 / అక్షరం న్యూస్ – :
ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు పుస్తకాల పురుగులుగా మారుతున్నారని, అలా కాకుండా సాంస్కృతిక పోటీల్లో, క్రీడల్లో రాణించినప్పుడే వారు మానసిక ఉల్లాసంగా ఉంటారని జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని పద్మశాలి భవన్ లో రైజింగ్ స్టార్ డాన్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జిల్లాస్థాయి సూపర్ డాన్స్ సీజన్ –2 పోటీలకు ముఖ్య అతిథిగా కామేష్ హాజరై డాన్స్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. అనంతరం కామేష్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ఉదయం నుంచి రాత్రి వరకు కేవలం పుస్తకాలకే పరిమితం చేస్తున్నారని అన్నారు. ఇలా చేయడం వల్ల వారిలో దాగి ఉన్న కళలను బయటకు తీయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అలా కాకుండా ప్రతీ ఒక్కరిలో అంతర్లీనంగా ప్రతిభ దాగి ఉంటుందని ఆ ప్రతిభను గుర్తించి, వారికి తగిన శిక్షణను ఇస్తే అద్భుతాలు సృష్టించవచ్చునని అన్నారు.డాన్స్ పోటీలకు విచ్చేసిన చిన్నారులను చూస్తుంటే ముచ్చటేస్తుందన్నారు. ఎలాంటి బెరుకు లేకుండా చిన్నారులు అద్భుతంగా తమ నృత్యాన్ని ప్రదర్శించారని కొనియాడారు. కొత్తగూడెం కళాకారులు జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర,జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. సూపర్ డ్యాన్సర్ 1వ సిరీస్ వల్లే 2వ సిరీస్ పోటీలు చాలా చక్కగా నిర్వహించిన డాన్స్ మాస్టర్స్ కనకం ప్రవీణ్ కుమార్,నందెబోయిన సంపత్ కుమార్ లను ప్రత్యేకంగా అభినందించారు. న్యాయనిర్ణేతలుగా రఫ్ మధు, కఠారి వెంకట్, భద్రాచలం శ్యామ్ లు వ్యవహరించారు. కార్యక్రమంలో ఎన్ %ఽ% ఆర్ ఫామ్ ల్యాండ్ అధినేత రామకృష్ణ, జేబీపీ జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున రావు, కొప్పుల యశ్వంత్, మాజీ కౌన్సిలర్ రుక్మెందర్ బండారి తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి...

### బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 1/వైరా (అక్షరంన్యూస్)

వైరా నియోజకవర్గ వ్యాప్తంగా జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ.. 14 ఏండ్ల అలుపెరగని పోరాటంతో, ఉద్యమ రథసారథి కేసీఆర్ సారథ్యంలో సాధించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గ కేంద్రాల్లో, మున్సిపాలిటీలు, పట్టణాలు, మండల కేంద్రాల్లో జాతీయ జెండాతో పాటు పార్టీ పతాకాన్ని ఎగురవేసి పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాలన్నారు. పార్టీ నాయకులు, శ్రేణులంతా పాల్గొనాలని, ప్రజలతో కలిసి అవతరణ వేడుకలు ఘనంగా జరపాలని తెలిపారు. అమరుల త్యాగాలు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థుల పోరాటాలు, సబ్బండ వర్గాల సమిష్టి కృషితోనే ఆరు దశాబ్దాల కల సాకారం అయిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ తొలి పదేళ్ల ప్రస్థానం యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రతి ఆలోచన అనేక రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర సర్కార్‌కు దిక్సూచిగా నిలిచిందని కొనియాడారు. తెలంగాణ గడ్డపై పురుడు పోసుకున్న రైతు బంధు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి పథకాలు దేశానికే దారిచూపే దీపస్తంభంలా నిలవడం ప్రతి తెలంగాణ బిడ్డకు గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.



## రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ చంపియన్షిప్ లో 4 పతకాలు గెలుపొందిన... భద్రాద్రి జిల్లా అథ్లెట్లు

.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ జూన్ 1 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో , హైదరాబాద్ ,జింఖానా గ్రౌండ్స్ లో నిన్న ముగిసిన రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెట్లు 24 మంది ఫల్గుని 4 పతకాలు గెలుపొందారని ఇందులో 3 బంగారు పతకాలు ,
1 కాంశ్య పతకాలు ఉన్నాయని , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహీధర్ తెలిపారు . ఈ సందర్భముగా జిల్లా క్రీడల అధికారి ఎం.పరంధామ రెడ్డి ,జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టరు
జి .యుగంధర్ రెడ్డి కార్యదర్శి రాజెందర్ ప్రసాద్ లు ,రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరి కె.సారంగపాణి , జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాదా కృష్ణ , విజేతలను మరియు కోచ్ లు డి .మల్లికార్జున్ ,జె.నాగరాజు ,గిరి ప్రసాద్ లను అభినందించారు . విజేతల వివరాలు ..కొత్తగూడెం కు చెందిన సిహెచ్ .కృతిక షాట్ పుట్ లో బంగారు పతకము,భద్రచలం కు చెందిన టి.అవంతిక బాల్ త్రో లో బంగారు పతకం ,బి.వృద్ధిక ,కిడ్స్ జవెలిన్ త్రో లో బంగారు పతకం ,బి.స్వాతి 300 మీటర్ల పరుగుపందెం లో కాంశ్య పతకం గెలుపొందారని తెలిపారు




# కొత్తగూడెం , సత్తుపల్లి లలో జాబ్ మేళా నిర్వహించాలని సి.ఎన్.ఎండి, ఎన్ బలరాం నాయక్ కు ఐఎన్టీయూసీ నాయకులు రజాక్ మెమోరాండం..

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూన్ 1 / అక్షరం న్యూస్ –:
సింగరేణి సంస్థ లో పర్యావరణ పరిరక్షణలో భాగంగా వన మహోత్సవ కార్యక్రమం కు జీ.కే. ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు పాండ్ 3 ఏరియా నందు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ శాలెం రాజు ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ముఖ్యఅతిథిగా సింగరేణి సంస్థ సీ.ఎన్.ఎండి. శ్రీ ఎన్ బలరాం నాయక్, ఐ.ఆర్.ఎస్, వారితోపాటు డైరెక్టర్ ఆపరేషన్ శ్రీ ఎల్.వి సూర్యనారాయణ, ప్రాజెక్ట్ ప్లానింగ్, %ఽ% డైరెక్టర్ (పా) శ్రీ కొప్పుల వెంకటేశ్వర్లు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ పాల్గొని మొక్కలు నాటడం జరిగింది. అనంతరం వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఐఎన్టీయుసి నాయకులతో కలిసి కొత్తగూడెం మరియు సత్తుపల్లి ఏరియాలలో మెగా జాబ్ మేళా నిర్వహించాలని సింగరేణి సంస్థ సీ.ఎన్.ఎండి. ఎన్ బలరాం నాయక్, ఐ.ఆర్.ఎస్ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శులు గోపు కుమారస్వామి, చిలక రాజయ్య ఎండి సత్తార్ పాషా, సంగారావు, బ్రాంచ్ కార్యదర్శులు సకినాల సమ్మయ్య, విష్ణవ రెడ్డి, అసిస్టెంట్ సెక్రటరీ నాగేశ్వరరావు, భరత్, నాయకులు వసంత్ కుమార్, రాజేంద్రప్రసాద్, రవీందర్, రాజేశ్వరరావు శ్రీనివాస్ రెడ్డి, మహేష్, ఉమర్, భరత్, నాయకులు కార్యకర్తలు మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు కూసుమంచి, ఖమ్మం మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయాల్లో రాష్ట్ర అవతరణ వేడుకలు..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 1 ( అక్షరంన్యూస్)

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు పాలేరు నియోజకవర్గం కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని పొంగులేటి క్యాంపు కార్యాలయాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని (జూన్ 2 ) పురస్కరించుకుని సోమవారం ఉదయం 9గంటలకు కూసుమంచి క్యాంపు కార్యాలయంలో, ఉదయం 10గంటలకు ఖమ్మం క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకం ఆవిష్కరణ వేడుకలను నిర్వహించనున్నాం. కావున ఈ వేడుకలకు పాలేరు, ఖమ్మం నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ, మార్కెట్, సీడీసీ కమిటీల చైర్మన్లు, డైరెక్టర్లు, ఇతర ముఖ్యులు సకాలంలో హాజరై వేడుకలను విజయవంతం చేయవల్సిందిగా మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ కోరుతున్నారు

# పామాయిల్ కూలీలకు తుమ్మల తీపి కబురు..

### పామాయిల్ ఫైబర్ హార్వెస్టర్స్ కు 50% రాయితీ..

### హార్టికల్చర్ ద్వారా దరఖాస్తు చేయాలన్న మంత్రి..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 1 (అక్షరంన్యూస్)

పామాయిల్ కూలీలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీపి కబురు అందించారు..దమ్మపేట మండలానికి చెందిన పామాయిల్ కూలీలు ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును గండుగులపల్లిలోని ఆయన నివాసంలో కలిశారు. పామాయిల్ గెలలు కోసేందుకు అవసరమైన ఫైబర్ హార్వెస్టర్ గడల కోసం విజ్ఞప్తి చేశారు.
ఈ సందర్భంగా మంత్రి తుమ్మల స్పందిస్తూ హార్టికల్చర్ శాఖ ద్వారా దరఖాస్తు చేస్తే 50 శాతం రాయితీపై గడలు(పామాయిల్ ఫైబర్ హార్వెస్టర్స్) అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పామాయిల్ కూలీలు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, కాసాని నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .

## రేపటినుంచి భూ భారతి రెవెన్యూ సదస్సులు

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జూన్ 01:
మండలంలోని వివిధ రెవెన్యూ గ్రామాలలో రేపటి నుంచి 16 వరకు భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ మోహిన్ తెలిపారు. జూన్ 3న పతేషాపూర్, కాల్వలపల్లి, 4న ఇబ్రహీంపూర్,కన్నాయిపల్లి, 5న నిడిగొండ, భాంజీపేట, 6న మాదారం, గబ్బెట, 9న వెల్ది, కంచనపల్లి, 10న రఘునాథపల్లి, కోమర్రు, 11న మేకలగట్టు, శ్రీమన్నారాయణపురం, 12న ఖిలాషాపూర్, కోమల్ల, 13న అశ్వరావుపల్లి, గోవర్ధనగిరి, 16న కుర్చ పల్లి గ్రామాలలో భూ భారతి రెవెన్యూ సదస్సులు జరుగుతాయని, భూ సమస్యలు ఉన్న రైతులు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ తెలిపారు.

# రేపటి నుండి ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలు

### జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు

భద్రాద్రి కొత్తగూడెం జూన్ 01

ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు మే, జూన్ 2025 గాను ప్రయోగ పరీక్షలు(ప్రాక్టికల్ ఎగ్జామ్స్) జనరల్, ఒకేషనల్ కు గాను ఈనెల మూడవ తారీకు నుండి జిల్లాలో ఉన్న అన్ని కళాశాలల విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాల కొత్తగూడెం లో రోజుకు రెండు దఫాలుగా అనగా ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12:00 వరకు మరియు మధ్యాహ్నం 02.00 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల వరకు (నాలుగు రోజులు) నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. కనుక ప్రయోగ పరీక్షల కోసం పరీక్ష ఫీజు చెల్లించినటువంటి విద్యార్థులకు తెలియజేయునది ఏమనగా మీ కళాశాల లాగిన్ లో ప్రయోగ పరీక్షల యొక్క హాల్ టికెట్లు పొందుపరచడం జరిగిందని తెలిపారు. అందులో ఉన్న టైం టేబుల్ ప్రకారం మీరు ప్రభుత్వ జూనియర్ కళాశాల కొత్తగూడెం వద్ద ప్రయోగ పరీక్షలు హాజరు కావాలన్నారు.



# కూలిన గంగారం హాస్టల్ ప్రహరీ – పట్టించుకోని అధికారులు

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జూన్ 1(అక్షరం న్యూస్)**



గంగారం మండల కేంద్రము లోని గత నెలలో కురిసిన భారీ వర్షాలకు గంగారం మండల కేంద్రము లో గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో హాస్టల్ ప్రహరీ గోడలు కులి పోయాయి గ్రామస్తుల కథనం ప్రకారం గత ఇరవై ఏళ్ల క్రితం నిర్మించిన హాస్టల్ ప్రహరీ రోడ్డు పక్కన ఉండడంతో ప్రహరి గోడలు కుంగి కూలిపోయిందని తెలిపారు వెంటనే హాస్టల్ ప్రహరీ గోడలు నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ ని కోరారు

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించాలి

.... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## అవతరణ దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ -01: అక్షరం న్యూస్**

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పెద్దపల్లి జిల్లాలో వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.ఆదివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో చేస్తున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి జూన్ 2న రాష్ట్రం ఆవిర్భవించి 11 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జూన్ 2న జరిగే అవతరణ దినోత్సవ వేడుకలకు మహిళ కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ళ శారద ముఖ్యఅతిథిగా హాజరు అవుతారని, ఉదయం 9.45 గంటలకు ముఖ్య అతిథి కలెక్టరేట్ కు చేరుకుంటారని, ఉదయం 9.50 గంటలకు గౌరవ వందనం, ఉదయం 9.51 నుంచి 9.58 వరకు అమరవీరులకు నివాళి ఉంటుందని అన్నారు.వేడుకలలో ఉదయం 10 గంటలకు జాతీయ పతాకావిష్కరణ, జాతీయ గీతాలపన, తెలంగాణ జీతాలపన కార్యక్రమాలు ఉంటాయని , ఉదయం 10.11 నుంచి 10.15 వరకు పరేడ్ ఉంటుందని, అనంతరం ముఖ్య అతిథి తన సందేశం అందిస్తారని కలెక్టర్ తెలిపారు. అనంతరం రైతులకు విత్తనాలు పంపిణీ కార్యక్రమం ఉంటుందని అన్నారు.అవుతున్న దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందిగా పూర్తి చేయాలని, సౌండ్ సిస్టం, విద్యుత్ సరఫరా, డయాజ్, టెంట్ , బ్యారికేడ్లు వంటి ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ డి వేణు, డీసీపీ కరుణాకర్, ఏసీపి గజ్జి కృష్ణ, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలు పరిష్కరించండి

**– మంత్రి శ్రీధర్ బాబును కలిసి విన్నపించిన బేగంపేట కాంగ్రెస్ నాయకులు**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 01 అక్షరం న్యూస్:**

గ్రామంలోని పలు పెండింగ్ సమస్యలు పరిష్కరించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆదివారం హైదరాబాద్ లోని సచివాలయంలో ఐటి శాఖ మంత్రి దుదెల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి విన్నపించిన రామగిరి మండల బేగంపేట కాంగ్రెస్ నాయకులు. అనంతరం సానుకూలంగా స్పందించిన మంత్రి గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలుపుతూ పరిష్కరిస్తారని హామీ ఇవ్వడం జరిగింది సానుకూలంగా స్పందించిన మంత్రి కి బేగంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. . ఈ కార్యక్రమంలో బేగంపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సందెల కుమార్ , కొత్తూరి మోహన్ , ఓడేటి చంద్రశేఖర్ , సుద్దాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు .

# ఆర్జీ -3 ఏ.పి.ఏ ఏరియాలో ఉత్తమ ఉద్యోగులు

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 01 అక్షరం న్యూస్:**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల్లో ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేయడం జరిగినదని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు ఇందులో కొత్తగూడెంలో జరిగే సెంట్రల్ ఫంక్షన్ కు ఓసిపి-2 నుండి డిప్యూటీ సూపరిండెంట్ ఇంజనీర్ వేముల అశోక్, ఎఎల్ పి నుండి డిప్యూటీ సూపరిండెంట్ ఇంజనీర్ ఎస్.కె.హుస్సేన్ షరీఫ్ లు ఎంపికయ్యారని వీరిని కొత్తగూడెంలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సన్మానించబడునని, అలాగే ఏరియా స్థాయి లో ఓసిపి-1నుండి ఇపి ఆపరేటర్ తాటికొండ శ్రీనివాస్, ఏఎల్ పి గని నుండి మల్టీ జాబ్ వర్కర్ యం. వెంకటేశ్ లు ఎంపిక కావడం జరిగినదని వీరిని స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణము నందు నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సన్మానించడం జరుగుతుందని వారు తెలిపారు.

# అర్హులైన పేదవారికి అందని ద్రాక్షగా మారిన ఇందిరమ్మ ఇళ్లు!

**-ఇందిరమ్మ ఇండ్ల నిబంధనలను సడలించాలి. -లబ్దిదారుల కోరిక మేరకు ఇండ్ల నిర్మాణం చేపట్టాలి**

## బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు.

**హుస్నాబాద్/సిద్దిపేట జూన్ 01(అక్షరం న్యూస్)**



అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు అందని ద్రాక్షగా మారాయని బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు అన్నారు. ఆదివారం హుస్నాబాద్ పట్టణంలోని రాజరాజేశ్వరీ ఫంక్షన్ హాల్ లో బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 2000 దరఖాస్తులు రాగా, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కేవలం 144 మందికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందజేసి, హుస్నాబాద్ పట్టణానికి మొండిచేయి చూపారు. ఇచ్చిన దాంట్లో ఇండ్లు ఉన్న వారికి, ఆస్తులు, ఆర్థికంగా అభివృద్ధి చెందిన వారికే మాత్రమే ఇండ్లు ఇచ్చారని, కాంగ్రెస్ నాయకుల పైరవీలతో, డబ్బులతో, కాంగ్రెస్ నాయకులకు సంబంధించిన బంధువులకు, మిత్రులకు మాత్రమే ఇండ్లు ఇచ్చారని, అర్హులైన ఏఒక్క పేదవాడికి ఇండ్లు రాలేదని అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని కే.బి. కాలనీలో 30 ఎండ్ల కిందట 200 ఇందిరమ్మ ఇళ్లు మంజూరైతే ఆ ఇండ్లు శిథిలావస్థకు చేరి, కూలిపోయే పరిస్థితి ఉండే, గత ఎన్నికల్లో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కాలనీని సందర్శించి, గెలిచినా తరువాత అందరికి ఇండ్లు ఇస్తానని అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చారు. కానీ నిన్న మంజూరైన ఇండ్లులో కేవలం 10 ఇండ్లు మాత్రం ఇచ్చి, మంత్రి ఇచ్చిన మాట తప్పారని, గత ఎమ్మెల్యే లాగే మంత్రి అబద్ధాలు చెబుతూ, ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. అధికారులు ఇందిరమ్మ ఇళ్ల జాబితాను ఎందుకు బహిరంగంగా ప్రకటించలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరైనాయి, లెక్క ప్రకారం హుస్నాబాద్ పట్టణానికి 437 ఇండ్లు రావాలి, కానీ 144 ఇండ్లు ఇచ్చి హుస్నాబాద్ పట్టణాన్ని విస్మరించి, పంగ నామం పెట్టారని విమర్శించారు. గత ఎమ్మెల్యే లాగే, మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ పట్టణంలోని పేద, మధ్యతరగతి ప్రజలను మోసం చేశారని తెలిపారు. ఒక్క మనిషి జీవితంలో ప్రధానమైన కోరిక, ఇళ్లు కట్టుకోని, కుటుంబంతో సంతోషంగా జీవించడం, కానీ ఇందిరమ్మ ఇళ్లకు నిబంధనలను పెట్టి, కొత్త ఇండ్లు కట్టుకుంటున్నాన్న సంబురం లేకుండా పేద ప్రజల కళను, కోరికను ప్రభుత్వం నిరుగారుస్తుందన్నారు. వెంటనే నిబంధనలను సడలించి, లబ్దిదారుల జాబితాపై సమగ్ర విచారణ జరిపించాలని, హుస్నాబాద్ పట్టణానికి రావలిసిన వాట 293 ఇండ్లు అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు పోలోజు రవీందర్, వరియోగుల అనంతస్వామి, బోడిగే వెంకటేష్, హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు గాదాసు రాంప్రసాద్, కార్యదర్శి వేల్పుల నాగార్జున్, అధికార ప్రతినిధి నారోజు నరేష్, బీజేవైయం పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్ చారీ, ఉపాధ్యక్షులు వరికోలు నాగరాజు, కార్యదర్శులు విశ్వనాథుల యాదగిరి, గూళ్లపల్లి అరుణ్ కుమార్, బీజేపీ నాయకులు నంగునూరి బాలయ్య, వొద్దిరాల అశోక్, శివ, కిరణ్, నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచ పొగాకు నివారణపై వైద్యాధికారి డాక్టర్ ఐ రత్న మనోహర్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 1 /తల్లాడ (అక్షరంన్యూస్)**

ప్రపంచ పొగాకు నివారణ దినోత్సవం సందర్భంగా శనివారం తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ ఐ రత్న మనోహర్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులను వాడడంతో వాడటం వల్ల వాడిన వారితోపాటు వారి కుటుంబ సభ్యులకు కూడా అనారోగ్య లక్షణాలు రావచ్చు ముఖ్యంగా పొగ తాగటం వల్ల తాగిన వారి శ్వాసకోశ సంబంధ అవయవాలు పాడైపోతాయి అదే విధంగా వారు వదిలిన పొగ వల్ల పక్కనున్న వారి యొక్క శ్వాసకోశ అవయవాలు కూడా పాడైతాయి అదేవిధంగా పొగాకు ఉత్పత్తులు నమలడం వల్ల నోటి క్యాన్సర్ శ్వాసకోశ క్యాన్సర్ జీర్ణకోశ సంబంధ క్యాన్సర్ వ్యాధులు, పక్షవాతము, అంధత్వము, నిమ్ము ఆయాసము, రక్తనాళాలు గట్టిపడటం, మూత్రసంచి వ్యాధులు, మూత్రపిండాలు దెబ్బ తినటం మొదలైన వ్యాధులు కూడా సంభవించవచ్చు అందువల్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండటం వల్ల వారితో పాటు వారి కుటుంబ సభ్యులు మరియు సమాజంలోని వ్యక్తులు కూడా ఆరోగ్యంగా ఉంటారు కావున ప్రతి ఒక్కరూ ధూమపానానికి పొగాకు గుట్కా మొదలైన పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ ఎస్సై ఎన్ వెంకటకృష్ణ, హెల్త్ సూపర్వైజర్స్ భాస్కర్, పెద్ద పుల్లయ్య, కమల, భద్రమ్మ ,ఝాన్సీ లక్ష్మి, కళావతి ,రాజేశ్వరి ,ఏఎన్ఎం లు, సురేష్ ,సంజయ్ ,కృష్ణ ,రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్య అంజయ్య శిక్షణా తరగతులు పూర్తి ..

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 1/తల్లాడ (అక్షరంన్యూస్ )**

తల్లాడ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్యా అంజయ్య సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యుల శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ ఆదేశానుసారం తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ఆదేశాల మేరకు పాల్వంచ మండలంలోని కిన్నెరసాని గిరిజన బాలుర వసతి గృహంలో నిర్వహించిన తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ బునియాది కార్యకర్తల సమ్మేళనం కార్యక్రమంలో మూడు రోజులు పాల్గొని శిక్షణా తరగతులు పూర్తి చేసుకొని శనివారం తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా శిక్షణ తరగతుల సర్టిఫికెట్ అందుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం భూక్య అంజయ్య మాట్లాడుతూ గిరిజన చట్టాల గురించి అవగాహన కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనలకు ఎంతో అండ దండగా ఉంటుందని గిరిజనులకు రాజకీయ చైతన్యం చాలా అవసరం అని భూక్య అంజయ్య తెలియజేశారు.





నేత్రదానం మహా పుణ్యకార్యం

లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి

రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూన్ 01 అక్షరం న్యూస్:

నేత్రదానం మహా పుణ్యకార్యం అని లైన్స్ క్లబ్ కమాన్ పూర్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి అన్నారు. రొంపి కుంటలో నేత్రదాతకు సంతాప సభ జరగగా ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్, లయన్ అనవేని లక్ష్మీరాజ%శీ% రొంపి కుంట మాజీ సర్పంచ్ కుందారపు బాపన్న , సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి సీహెచ్ లింగమూర్తి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు పాల్గొన్నారు. రొంపి కుంట గ్రామంలో పారిశుద్ధ కార్మికుడిగా పనిచేసే పులిపాక మొండయ్య ఇటీవల గుండెపోటు తో మృతి చెందగా, ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు సదాశయ ఫౌండేషన్ లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ ఆధ్వర్యంలో దానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం నేత్రదాత సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు నిర్వహించారు. తండ్రి నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులు భార్య అమృత సత్కరించి లైన్స్ క్లబ్ తరపున 50 కిలోల బియ్యం వెయ్యి రూపాయలు ఆర్థిక సహాయం సదాశయ ఫౌండేషన్ అభినందన పత్రాన్ని మాజీ సర్పంచులు బాపన్న పులిపాక శారద రాజలింగం చేతుల మీదుగా



## మదన్ లాల్ కు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు సైదులు నాయక్..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 1/ వైరా (అక్షరంన్యూస్)

వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్ లాల్ నాలుగు రోజుల క్రితం మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు, కొనిజర్ల మండలం ఉప్పలచెలక గ్రామం మాజీ సర్పంచ్ బాదావత్ సైదులు నాయక్ శనివారం ఈర్లపూడిలోని మదన్ లాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో పంగిడి మాజీ సర్పంచ్ మంగీలాల్, నాయకులు సుందర్ లాల్, మంగ్యా నాయక్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన వారాల అజయ్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 1 /తల్లాడ (అక్షరంన్యూస్)

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మరియు తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ని ఉమ్మడి ఖమ్మం జిల్లా పాల్వంచ మండలంలోని కిన్నెరసాని ప్రాంతంలో నిర్వహించిన ఆదివాసి కార్యకర్తల సమ్మేళనంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసిన తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్. ఈ కార్యక్రమంలో వారితోపాటు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షరం కథనానికి స్పందన..

హుస్నాబాద్/సిద్దిపేట జూన్ 01(అక్షరం న్యూస్)

అక్షరంలో ప్రచురితమైన" ప్రమాద్ కరంగా గుంతలు.. పట్టించుకోని అధికారులు " అని కథనానికి వెంటనే అధికారులు స్పందించారు. ఆదివారం పట్టణంలోని ప్రధాన చౌరస్తాలోని రహదారి పై ఏర్పడిన గుంతలను పూడ్చి మరమ్మతులు చేపట్టారు.




## నూతన అధ్యాపకుల రెండవ వార్షిక

### ఇంక్రిమెంటు విషయంలో కుట్రలకు వ్యతిరేకంగా .

### ఖమ్మం ఇంటర్ స్పాట్ క్యాంప్ వద్ద రెండవ రోజు నిరసన...

### క్యాంప్ అధికారి రవి బాబు కి వినతిపత్రం..





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 1/ వైరా (అక్షరంన్యూస్)

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న ,నూతన అధ్యాపకుల రెండవ వార్షిక ఇంక్రిమెంట్ చేసే విషయంలో కొంతమంది దురుద్దేశం గా చేపడుతున్న కుట్రలకు వ్యతిరేకంగా, ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలో భాగంగా రెండవ రోజు ఖమ్మం నయాబజార్ ఇంటర్మీడియట్ మూల్యాంకకేంద్ర వద్ద నూతన అధ్యాపకులు నల్ల బ్యాడ్జీలు, నల్ల చొక్కాలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ -475, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ మాట్లాడుతూ, నూతన అధ్యాపకులకు సహజంగా చేయాల్సిన రెండో వార్షిక ఇంక్రిమెంట్ వెంటనే చేపించాలని, కొంతమంది కుట్రపన్నారని ఇది కరెక్ట్ కాదు అని తెలుపుతూ, ఇప్పటికైనా నూతన అధ్యాపకులకు రెండో వార్షిక ఇంక్రిమెంట్ చేయాలని కోరారు. అనంతరం ఇంటర్మీడియట్ మూల్యాంకన ఖమ్మం క్యాంపు అధికారి రవి బాబు గారికి వినతిపత్రం అందజేశారు.ఈ విషయాన్ని గౌరవ ఇంటర్ విద్యా డైరెక్టర్ కృష్ణ ఆదిత్య గారికి మరియు ఇంటర్ విద్య రీజనల్ జాయింట్ డైరెక్టర్ మేడం కి తెలియజేయవలసిందిగా కోరారు. క్యాంప్ అధికారి రవిబాబు స్పందిస్తూ, ఈ విషయాన్ని తమ పై అధికారులకు తెలియజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో475,711 అసోసియేషన్ రాష్ట్ర మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు డాక్టర్ కొప్పిశెట్టి సురేష్, బాలస్వామి ,షహీనా బేగం మేడం, గుమ్మడి మల్లయ్య , అల్లు విజయ్ ,కిషోర్, టి జాన్, కంచర్ల శ్రీకాంత్, వరలక్ష్మి ,జ్యోత్స్న ,జీ నరసింహారావు , కట్టా రవీంద్రబాబు ,గంటా కృష్ణ, పుల్లారావు , పి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.స్పందించకపోతే భవిష్యత్ కార్యాచరణకు సిద్ధం..ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న నూతన అధ్యాపకులకు రెండవ వార్షిక ఇంక్రిమెంటు విషయంలో స్పందించకపోతే ,భవిష్యత్తులో కార్యచరణ రూపొందిస్తామని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చర్స్ అసోసియేషన్ -475 ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కుప్పిశెట్టి సురేష్ తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ముడి వంట

## నూనెలు దిగుమతి సుంకం 10 శాతం తగ్గింపు ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలి ..

### దేశీయ వంట నూనెల పంట సాగుకు ప్రభుత్వం తోడ్పాటు అందించాలి.. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 1 /వైరా (అక్షరంన్యూస్)

వైరా:- కేంద్ర ప్రభుత్వం ముడి వంట నూనెలు దిగుమతి సుంకం 10 శాతం తగ్గింపు ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని, దేశీయ వంట నూనెలు పంట సాగుకు అవసరమైన ప్రోత్సాహం అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో సంక్రాంతి పురుషోత్తం అధ్యక్షతన జరిగిన పామాయిల్ సాగు రైతులు సమావేశం లో రాంబాబు మాట్లాడుతూ ఇప్పటి వరకు ముడి వంట నూనెలు దిగుమతి సుంకం 27.5 శాతం, రిఫైనరీ ఆయిల్ పై అని రకాల సుంకాలు కలిపి 37.5 శాతం విధించిన కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ముడి వంట నూనెల పై బేసిక్ దిగుమతి సుంకం 10 శాతం తగ్గింపు చేయడం వల్ల పామాయిల్ సాగు రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని ఇటీవల రెండు వేల రూపాయలు ధర తగ్గింది అని మరో రెండు మూడు వేల రూపాయలు కోత పడే అవకాశం ఉందని అన్నారు, దేశీయ అవసరాలకు అనుగుణంగా




పామాయిల్ తోపాటు, సన్ ఫ్లవర్, సోయాబీన్, గ్రౌండ్ నాట్ సాగు విస్తీర్ణం పెంచేందుకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి అని డిమాండ్ చేశారు,

తెలంగాణ రాష్ట్రం లో రెండున్నర లక్షల ఎకరాల విస్తీర్ణంలో పామాయిల్ సాగు చేస్తున్న రైతులు పై ఎగుమతి, దిగుమతి సుంకం ప్రభావం చూపుతోంది అని తెలంగాణ ప్రభుత్వం పామాయిల్ సాగు చేస్తున్న రైతులకు ధర పడిపోకుండా అని రకాల చర్యలు తీసుకోవాలని కోరారు, పామాయిల్ టన్ను మద్దతు ధర ఇరవై వేల రూపాయలు తక్కువ కాకుండా ప్రభుత్వం నిర్ణయం చేయాలి అని అన్నారు.

సమావేశంలో తెలంగాణ పామాయిల్ సాగు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, గోపవరం సోసైటి డైరెక్టర్ సంక్రాంతి నర్సయ్య, నామా శ్రీనివాసరావు, వడ్లమూడి మధు,యనమద్ది రామకృష్ణ,, తోట నాగేశ్వరరావు, మాడపాటి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయానికి దారి సూచికలు లేక అవస్థ పడుతున్న యాత్రికులు

ఓదెల/ పెద్దపల్లి జూన్01 (అక్షరం న్యూస్).





ఓదెల శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయానికి దారి సూచిక బోర్డులు లేక అవస్థ పడుతున్న ప్రయాణికులు జిల్లాలోని అతిపెద్ద దేవస్థానమైన శ్రీ ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి అటు సుల్తానాబాద్ లో మరియు పెగడపల్లి మరియు కనగర్తి మరియు గుంపుల మరియు కాల్వ శ్రీరాంపూర్ గ్రామాలలో ఆలయానికి దారి సూచిక లేకపోవడంతో అనేకమంది యాత్రికులు దారితప్పి కొన్ని కిలోమీటర్లు వెళ్లి మళ్లీ ఆలయానికి దారి ఎత్తుకోవడంలో అవస్థ పడుతున్నారని యాత్రికులు ఆ పోతున్నారు ఇంత పెద్ద దేవస్థానం కి దారి చూచికలు కిలోమీటర్ సూచికలు లేక అనేక అవస్థ పడుతున్నారని యాత్రికులు ఆవేదన వ్యక్తం వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం చేసుకొని పునీతులయ్యారు ఉదయం నుండే స్వామివారి దర్శనానికి బారులు తీరాలని ఆలయ అధికారులు తెలిపారు అదేవిధంగా ఆలయానికి అచ్చే వాహనాలకు సరి అయినటువంటి వాహనాలు నిలిపే స్థలం లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని స్వామివారి దర్శనానికి వెళ్లడం ఒకే ఎత్తు అయితే వాహనాలు నిలుపుకోవడం ఒకే ఎత్తు అవుతుందని రహదారిపై వాహనాలు నిలవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాహనదారులు పేర్కొన్నారు అదేవిధంగా ఇంత పెద్ద ఆలయానికి కనీసం వాహన పార్కింగ్ లేకపోవడం సోషనీయమని వాహనం ఆలయానికి ప్రవేశించడంతో వాహన పార్కింగ్ రుసుము వాహనదారుల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్నారని ఇదెక్కడ న్యాయమని వాహనదారులు రగిలిపోతున్నారు వాహనాల నిలపడం కోసం సరైన స్థలం లేక అవస్థ పడుతున్నామని రోడ్లపైనే వాహనాలు నిలిపివేస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నామని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆలయానికి వచ్చే ఆదాయమే చూస్తున్నారు కానీ భక్తులకు సౌకర్యం చూడడం మర్చిపోతున్నారని అలాగే ఆలయానికి వచ్చే భక్తులకు ఆలయం ఎంత దూరం ఉన్నది అనే సూచిక ఎక్కడ కానరావడం లేదని భక్తులు ఆవేదన చెందుతున్నారు అదేవిధంగా ఆలయంలో ఒగ్గు పూజారి నుండి మొదలుకొని అన్నిచోట్ల భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అనేక గ్రామాల నుంచి భక్తులు తమ కోరికలు తీర్చాలని ఎంతో నమ్మకం తోటి ఆలయానికి చేరుకోవడంతో ఆలయంలో అనేక అంశాలతో తమను నిలువు దోపిడీ చేస్తున్నారని పలువురు భక్తులు ఆరోపిస్తున్నారు అదేవిధంగా ఆలయంలో కనీస సౌకర్యలేక భక్తులు అవస్థ పడుతున్నారని సామూహిక మరుగుదొడ్లు సరియైనటువంటి సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆలయ అధికారులు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని ఆలయాన్ని అభివృద్ధి చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు



# తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ

## దినోత్సవ శుభాకాంక్షలు ..మాజీ ఎంపీ

### అమరులు, ఉద్యమకారుల పోరాటాలు, త్యాగాలను స్మరించుకుందాం.. మాజీ ఎంపీ నామ



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 1 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మహోన్నత ఉద్యమంలో అమరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాటాలను ఈ సందర్భంగా మనమందరం స్మరించుకోవాల్సిన అవసరం ఉందని ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. కేసీఆర్, గాంధీజీ చూపిన అహింసా మార్గంలో శాంతియుత ఉద్యమాన్ని నడిపించి ప్రజల చిరకాల కోరికను నెరవేర్చారని నామ చెప్పారు. తాను 15వ లోక్‌సభలో పార్లమెంటరీ పార్టీ నేతగా ఉన్న సమయంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన బిల్లు ప్రవేశపెట్టడం జరిగిందని, దానికి అనుకూలంగా తానే మొట్ట మొదటి ఓటు వేశానని నామ వివరించారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేశారని, రైతుబంధు, రైతు బీమా, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కళ్యాణలక్ష్మీ, ఆసరా పెన్షన్లు పెంపు, కేసీఆర్ కిట్టు, కంటి వెలుగు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం వంటి పథకాల ద్వారా పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతగానో మేలు జరిగిందని తెలిపారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం గురుకుల పాఠశాలలను పెద్ద సంఖ్యలో నెలకొల్పారని నామ పేర్కొన్నారు. కేసీఆర్ విజయవంతంగా అమలు చేసిన పథకాలు, కార్యక్రమాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచాయన్నారు. తెలంగాణ సమాజంలో ప్రతి వర్గానికి ప్రాతినిధ్యం కల్పిస్తూ, అభివృద్ధికి దోహదపడే విధంగా కేసీఆర్ పాలన సాగిందని తన ప్రకటనలో నామ పేర్కొన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా గిట్టుబాటు ధరలు, బస్తీ దవాఖానాలు, ఆర్టీసీ ద్వారా మెరుగైన రవాణా సేవలు అందిస్తూ తెలంగాణ రాష్ట్రం కొత్త ప్రస్థానానికి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నాంది పలికిందన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని కేవలం ఉత్సవంగా కాక, అమరుల త్యాగాల గొప్పతనాన్ని స్మరించుకునే పర్వదినంగా, ఉద్యమ సంకల్పాన్ని నిలబెట్టే స్ఫూర్తిదాయక రోజుగా జరుపుకోవాలని మాజీ ఎంపీ నామ బీఆర్ఎస్ శ్రేణులు,అన్ని వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు. యువత ఈ ఉద్యమ చరిత్రను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు, రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి పాలకులు బాధ్యతగా పని చేయాలని సూచించారు.

# పదకొండేళ్ల తర్వాత ప్లేఆఫ్ చేరిన పంజాబ్ కింగ్స్..



ఐపీఎల్‌లో భాగంగా రాయల్ చాలెంజర్ బెంగళూరుతో పంజాబ్ కింగ్స్ తలపడనున్నది. చండీగఢ్‌లోని ముల్లాపూర్‌లో నేడు జరిగే ఈ క్వాలిఫయర్-1 మ్యాచ్‌లో విజయం సాధించాలని పంజాబ్ కింగ్స్ జట్టు ఉత్సాహంతో ఉన్నది. ఈ సారి కెప్టెన్‌గా శ్రేయాస్ అయ్యర్, హెడ్‌కోచ్ రికీ పాంటింగ్ బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఇద్దరి నేతృత్వంలో జట్టు సీజన్‌లో ఎవరూ ఊహించని విధంగా అద్భుతంగా రాణించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచి ప్లేఆఫ్స్‌కు చేరింది. పంజాబ్ కింగ్స్ దాదాపు 11 సంవత్సరాల తర్వాత ప్లేఆఫ్‌కు చేరుకుంది. క్వాలిఫయర్-1 మ్యాచ్‌లో గెలిచి నేరుగా ఫైనల్‌కు చేరుకోవాలన్న కసితో ఉన్నది. ఐపీఎల్‌లో ప్లేఆఫ్స్‌లో పంజాబ్ రికార్డులు ఎలా ఉన్నాయో చూద్దాం.

క్వాలిఫయర్-1లో ఓడిపోయిన పంజాబ్.. పంజాబ్ క్వాలిఫయర్-1లో ఒక్కసారే ఆడింది. ఆడిన ఒకే ఒక మ్యాచ్‌లో ఓడిపోయింది. 2014లో జార్జ్ బెయిలీ నాయకత్వంలో పంజాబ్ జట్టు క్వాలిఫయర్-1లో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో తలపడి.. పరాజయం పాలైంది. ఆ తర్వాత పంజాబ్ జట్టు క్వాలిఫయర్-2 గెలిచి.. ఫైనల్స్‌కు చేరినా.. కప్పు తృటిలో చేజారింది. పంజాబ్ ప్లేఆఫ్స్‌లో ఇప్పటి వరకు మూడు మ్యాచ్‌లు ఆడింది. ఇందులో ఆ జట్టు ఒకసారి మాత్రమే గెలవగలిగింది. మూడింటిలో ఓటమిని చవిచూసింది. 2008, 2014లో జరిగిన ఎలిమినేటర్‌లో పంజాబ్‌ను చెన్నై సూపర్ కింగ్స్ తొమ్మిది వికెట్ల తేడాతో ఓడించింది. తాజాగా పంజాబ్ కింగ్స్ అగ్రస్థానంలో నిలిచి ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. గత సీజన్‌లో కోల్‌కతాకు టైటిల్‌ను సాధించిన అయ్యర్.. ఈ సారి సైతం టైటిల్‌ను సాధించాలని ఉవ్విళ్లూరుతున్నాడు.

ప్లేఆఫ్స్‌లో రాణించిన సాహా.,.. ప్లేఆఫ్స్‌లో పంజాబ్ తరపున వృద్ధిమాన్ సాహా అత్యధిక పరుగులు చేశాడు. మూడు ఇన్నింగ్స్‌లలో 156 పరుగులు చేశాడు. ఆ తర్వాత వీరేంద్ర సెహ్వాగ్ 131 పరుగులతో రెండోస్థానంలో నిలిచాడు. మనన్ వోహ్రా 127 పరుగులతో మూడోస్థానంలో కొనసాగుతున్నాడు. ప్లేఆఫ్స్‌లో పంజాబ్ తరపున కరణ్‌వీర్ సింగ్ అత్యధిక వికెట్లు పడగొట్టాడు. మూడు ఇన్నింగ్స్‌లలో ఏడు వికెట్లు పడగొట్టాడు. మిచెల్ జాన్సన్ ఐదు వికెట్లతో రెండవ స్థానంలో, అక్షర్ పటేల్ మూడు వికెట్లతో మూడవ స్థానంలో ఉన్నాడు.

పంజాబ్ జట్టు..శ్రేయాస్ అయ్యర్ (కెప్టెన్), నేహల్ వధేరా, హర్నూర్ సింగ్, ముషీర్ ఖాన్, పీ అవినాష్, ప్రభ్‌సిమ్రాన్ సింగ్, విష్ణు వినోద్, జోష్ ఇంగ్లిస్, మార్కస్ స్టోయినిస్, ప్రవీణ్ దూబే, ప్రియాంష్ ఆర్య, అజ్మతుల్లా ఒమర్జాయ్, ఆరోన్ హార్డీ, మార్కో జాన్సెన్, హర్‌ప్రీత్ బ్రార్, సూర్యాంష్ షెడ్జే, శశాంక్ సింగ్, యుజ్వేంద్ర చాహల్, అర్ష్‌దీప్ సింగ్, జేవియర్ బార్ట్‌లెట్, కుల్దీప్ సేన్, విజయ్‌కుమార్ విశాక్, యష్ ఠాకూర్, మిచెల్ ఓవెన్, కైల్ జామిసన్.

## కాంగ్రెస్ కార్పొరేటర్ వేధింపులకు బీఆర్ఎస్ నాయకుడు బలి





**వెంగళరావునగర్:** కాంగ్రెస్ కార్పొరేటర్ అరాచకాలకు బీఆర్ఎస్ మైనార్టీ విభాగం నాయకుడు బలయ్యాడు. అడిగినంత డబ్బు ఇవ్వలేదని కక్షగట్టిన అధికార పార్టీ కార్పొరేటర్ బల్దియా అధికారులకు ఫిర్యాదు చేసి బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడి ఇంటిని కూల్చేయించాడు. మనస్థాపానికి గురైన బాధితుడు తన మూడంతస్తుల ఇంటిపై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనతో కోపోద్రిక్తులైన మృతుడి బంధువులు, స్థానికులు అర్ధరాత్రి హైదరాబాద్ బోరబండ పోలీస్ స్టేషన్‌ను ముట్టడించారు. బాధితులు కథనం ప్రకారం బోరబండ ఎస్ఆర్టీ నగర్‌కు చెందిన బీఆర్ఎస్ మైనారిటీ విభాగం నాయకుడు, మెడికల్ షాపు నిర్వాహకుడు మొహ్మద్ సర్ధార్ (35) బస్తీలో తన ఇంటిని నిర్మించుకుంటుండగా కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన బోరబండ కార్పొరేటర్ బాబా ఫసీయుద్దీన్ బెదిరింపులకు దిగాడు. డబ్బు ఇవ్వకుంటే.. జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసి నీ ఇంటిని కూల్చివేయిస్తానని ధమ్కీ ఇచ్చాడు. ఇటీవల బల్దియా సిబ్బంది చేరుకుని ఆ ఇంటి స్లాబ్, గోడలకు రంధ్రాలు చేసి ధ్వంసం చేశారు. కష్టపడి సంపాదించి అప్పులు చేసి ఇల్లు కట్టుకున్నప్పటికీ భార్యాబిడ్డలకు ఇప్పుడు ఇల్లు లేకుండా పోయిందన్న దిగులు చెందేవాడు. తీవ్ర మనస్తాపానికి గురైన బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు సర్ధార్ బుధవారం రాత్రి తన ఇంటి మూడో అంతస్తుపై నుంచి కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.బోరబండ పోలీస్ స్టేషన్ ముట్టడించిన జనం.. ఈ ఘటనతో జనం రగిలిపోయారు. కట్టలు తెంచుకున్న ఆవేశంతో బోరబండ పోలీస్ స్టేషన్ ను ముట్టడించారు. కాంగ్రెస్ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ దౌర్జన్యాన్ని..అరాచకాల్ని నిరసిస్తూ అర్ధరాత్రి మృతుడి బంధువులు, స్థానికులు గుమిగూడి బోరబండ పోలీస్ స్టేషన్ ను ముట్టడించారు.అరాచకాల అధికార పార్టీ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ ను అరెస్ట్ చేయాలి.. అంతులేని అరాచకాలు, దౌర్జన్యాలు సాగిస్తున్న అధికార పార్టీ కార్పొరేటర్ బాబాఫసియుద్దీన్ కు అడిగినంత డబ్బు ఇవ్వలేదన్న అక్కసుతో బీఆర్ఎస్ నాయకుడు సర్దార్ ప్రాణాలు బలిగొన్నాడని ఆరోపించారు. మామూళ్ళ కోసం కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ వేధింపులు తీవ్రతరమయ్యాయని వాపోయారు. తక్షణమే కార్పొరేటర్ బాబాఫసియుద్దీన్ ను అరెస్ట్ చేయాలని.. కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించాలని ఆందోళన చేశారు. పోలీసు ఉన్నతాధికారులు చేరుకుని ఆందోళన కారులకు సర్దిచెప్పారు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

## ట్రంప్‌కు షాక్!.. డోజ్ నుంచి తప్పుకున్న ఎలాన్ మస్క్

వాషింగ్టన్: అనుకున్నదే జరిగింది. ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలపై అసంతృప్తితో రగిలిపోతున్న ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ డోజ్ నుంచి తప్పుకున్నారు. ట్రంప్ పాలకవర్గం నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు సామాజిన మాధ్యమం ఎక్స్‌లో ప్రకటన చేశారు. 'అమెరికా ప్రభుత్వంలో ప్రత్యేక గవర్నమెంట్ ఉద్యోగిగా తన షెడ్యూల్ ముగిసింది. ప్రభుత్వంలో వృథా ఖర్చులు తగ్గించేందుకు తనకు అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షుడు ట్రంప్‌నకు ఆయన ధన్యవాదాలు. డోజ్ మిషన్ భవిష్యత్తులో మరింత బలపడుతుంది' అంటూ ఎలాన్ మస్క్ ట్వీట్ చేశారు.గతేడాది జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపులో ఎలాన్ మస్క్ ప్రముఖ పాత్ర పోషించారు. భారీగా నిధులు సమకూర్చడంతోపాటు ప్రచార బాధ్యతలు కూడా పర్యవేక్షించారు. ఇందుకుగాను ట్రంప్ దేశాధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత మస్క్‌కు తన ప్రభుత్వంలో కీలక బాధ్యతలు అప్పగించారు. ప్రభుత్వ వ్యయాలను తగ్గించడానికి ఉద్దేశించిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ శాఖ బాధ్యతలను ఆయన చేతికిచ్చారు.దీంతో ఆయన ప్రభుత్వ శాఖల్లో భారీగా ఉద్యోగాల తొలగింపు చేపట్టడంతోపాటు వృధా ఖర్చులకు కత్తేర వేయడం ద్వారా ప్రభుత్వానికి భారీగా నిధులను మిగిల్చారు. అయితే ట్రంప్ ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన ఓ బిల్లును మస్క్ వ్యతిరేకించారు. ఈ బిల్లుకు అధిక బడ్జెట్ కేటాయించాల్సి వస్తుండడం వల్ల.. ప్రభుత్వ ఖర్చులు తగ్గించాలనే డోజ్ ఆశయాలకు గండి కొడుతుందన్నారు. ఈ నిర్ణయంతో డోజ్ తీసుకున్న చర్యలు వృథా అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించడం గమనార్హం.కాగా.. అమెరికా చట్టాల ప్రకారం ఏ వ్యక్తికీ వరుసగా 130 రోజులకు మించి ఈ హోదాను ఇవ్వకూడదు.

# గంజాయి డ్రగ్స్ మద్యం చెడువసనాల వల్ల యువత ఆరోగ్యం దెబ్బతింటుంది..




### ఆన్లైన్ బెట్టింగ్ కు యువత దూరంగా ఉండాలి..

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ /జూన్ 1 (అక్షరంన్యూస్)**

గంజాయి డ్రగ్స్, చెడు వ్యసనాల వల్ల యువత ఆరోగ్యం దెబ్బతింటదని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ ఆరోపించారు. డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన యువ చైతన్య యాత్ర మూడో రోజు కుర్నవల్లి, కేశవాపురం, తల్లాడ, అన్నారుగూడెం, నరసింహారావు పేట లో యాత్ర జరిగింది యాత్రకి ఆయా గ్రామాలలో ఘనంగా స్వాగతం పలికారు. తల్లాడ లో మదర్ తెరిసా విగ్రహానికి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ షేక్ బషీరుద్దీన్ పూల మాలలు వేశారు అన్నారుగూడెంలో దొడ్డ కృష్ణయ్య సుపానికి దండేసి నివాళులర్పించారు నరసరావుపేటలో డివైఎఫ్ఐ జెండా ను జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ ఆవిష్కరించారు. అనంతరం యాత్ర సాగిన గ్రామాలలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సత్తెనపల్లి నరేష్ అధ్యక్షతన జరిగిన సభలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ గంజాయి డ్రగ్స్ మాదిక ద్రవ్యాలు వల్ల యువత ఆరోగ్యం దెబ్బతింటుందని ఆరోపించారు గ్రామాలలో యువత మొత్తం గంజాయి డ్రగ్స్ మాదిక ద్రవ్యాల ఆన్‌లైన్ బెట్టింగ్ భారీన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు బంగారు లాంటి యువత భవిష్యత్తు మొత్తం సక్రమమైన దారిలో నడవకుండా పాలకులు పట్టించుకోకుండా ఎటు దిక్కు సూచన స్థితిలో ఉన్నారని గుర్తు చేశారు ఉద్యోగం లేక ఉపాధి
లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు తక్షణమే ప్రభుత్వాలు స్పందించి యువత సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ఈ యాత్రకి సంఘీభావం ప్రకటించిన ప్రజా సంఘాల నాయకులు రైతు సంఘం రాష్ట్ర నాయకులు శీలం సత్యనారాయణ రెడ్డి రైతు సంఘం జిల్లా నాయకులు అయినాల రామలింగేశ్వర రావు గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా నాయకులు గాయం తిరుపతిరావు, రైతు సంఘం జిల్లా నాయకులు నల్లమోతు మోహన్ రావు కళ్యాణ కృష్ణయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కృష్ణయ్య,
పులి వెంకట నరసయ్య చల్ల నాగేశ్వరరావు
యాత్ర బృందంలో పాల్గొన్నవారు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్ డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ ,శీలం వీరబాబు జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డు మధు, గుమ్మ ముత్తారావు, గడ్డం విజయ్, యాత్ర బృందం సభ్యులు యర్రా సాయికుమార్ రావులపాటి నాగరాజ్, సైదులు, ధీరజ్,తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను సన్మానించిన ..కొండకుడెమ గ్రామం ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు






**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 1/ వైరా (అక్షరంన్యూస్ )**

వైరా మండలం కొండకుడెమ గ్రామంలో నిరుపేద కుటుంబాలకు 23 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయటం పట్ల వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సేలం వెంకట నర్సిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్ర రాజశేఖర్ కట్ల రంగారావు మాజీ మున్సిపల్ చైర్మన్ జైపాల్ పమ్మి అశోక్ కొండకుడెం గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్వనేని అశోక్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు వసంత కరుణ అచ్చాలు దారెల్లి అశోక్ నూకల రామారావు దారా జాకో బ్ రామకృష్ణ కష్టాల రజిని గ్రామస్తులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్‌లో ఎన్నికలు ఎప్పుడో చెప్పిన మహమ్మద్ యూనస్



పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో నిరసనలు కొనసాగుతున్నాయి. ముహమ్మద్ యూనస్ సారథ్యంలోని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వంపై స్థానికంగా ఒత్తిడి పెంచింది. డిసెంబర్ కల్లా దేశంలో ఎన్నికలు నిర్వహించాలని పలు పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో వేలాది మంది యువజనులు, బీఎన్‌పీ కార్యకర్తలు దేశ వ్యాప్తంగా నిరసన చేపడుతున్నారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్ ఎన్నికలపై ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ స్పందించారు. ఈ ఏడాది డిసెంబర్ నుంచి వచ్చే ఏడాది (2026) జూన్ మధ్య ఎప్పుడైనా ఎన్నికలు జరగొచ్చని చెప్పారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న యూనస్.. టోక్యోలో నిర్వహించిన ఓ పబ్లిక్ ర్యాలీలో ఈ మేరకు ప్రకటన చేశారు. కొన్ని సంస్కరణలు చేపడుతున్నట్లు చెప్పారు. సంస్కరణల అమలు తీరును బట్టి ఈ ఏడాది డిసెంబర్ నుంచి వచ్చే ఏడాది జూన్ మధ్యలో ఎన్నికలను నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. గతేడాది బంగ్లాలో రాజకీయ అస్థిరత నెలకొన్న విషయం తెలిసిందే. ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మొదలైన విద్యార్థుల ఉద్యమం హింసాత్మకంగా మారింది. వేలాది మంది నిరసనకారులు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ప్రజా ఉద్యమానికి జడసి ప్రధాని షేక్ హసీనా (%వాష్త్రవఱఅెష్త్ర ఝంఱఅఖ%) తన పదవికి రాజీనామా చేసి దేశం వీడారు. దీంతో రంగంలోకి దిగిన ఆర్మీ దేశాన్ని తమ చేతుల్లోకి తీసుకుంది. ఆ తర్వాత బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ చీఫ్ అడ్వయిజర్‌గా నోబెల్ బహుమతి గ్రహీత మహమ్మద్ యూనస్ బాధ్యతలు చేపట్టారు. గతేడాది ఆగస్టు 8న ఆయన తాత్కాలిక ప్రభుత్వాధినేతగా ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ దేశంలో మళ్లీ రాజకీయ సంక్షోభం రాజుకుంటున్నది. తన పదవికి రాజీనామా చేస్తానని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మొహమ్మద్ యూనస్ హెచ్చరించినట్లు వార్తలు వెలువడ్డాయి. ఆర్మీ చీఫ్‌కి వ్యతిరేకంగా మరో ఉద్యమాన్ని నిర్వహించాలన్న ఆలోచనతోనే యూనస్ రాజీనామా బెదిరింపులు చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ప్రస్తుత రాజకీయ వాతావరణం, నిరసనల మధ్య తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించలేకపోతున్న కారణంగానే రాజీనామా చేయాలని యూనస్ యోచిస్తున్నట్లు విద్యార్థులు ఏర్పాటు చేసుకున్న నేషనల్ సిటిజన్ పార్టీ(ఎన్‌సీపీ) కన్వీనర్, విద్యార్థి ఉద్యమ నాయకులలో ఒకరైన నహీద్ ఇస్లామ్ బీబీసీకి తెలిపారు. డిసెంబర్ కల్లా దేశంలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది యువజనులు, బీఎన్‌పీ కార్యకర్తలు బుధవారం ఢాకాలో ప్రదర్శన నిర్వహించారు. డిసెంబర్ కల్లా జా తీయ ఎన్నికలు జరగాలని, వెంటనే ఇందుకు సన్నాహాలు ప్రారంభించాలని బీఎన్‌పీ తాత్కాలిక చైర్మన్ తారీఖ్ రెహ్మాన్ డిమాండు చేశారు. లండన్ నుంచి వర్చువల్‌గా ఆయన ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించారు. యూనస్ ఆశీస్సులతో కొత్తగా విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పడిన నేషనల్ సిటిజెన్ పార్టీకి వ్యతిరేకంగా తమ బలాన్ని ప్రదర్శిస్తూ వేలాది మంది విద్యార్థులు నేటి ర్యాలీలో పాల్గొన్నారు.




## పసిడి ప్రియులకు అలర్ట్.. తగ్గిన బంగారం, పెరిగిన వెండి

దేశంలో ఈరోజు బంగారం కొనుగోలు చేయాలని చూస్తున్న వారికి కొంత ఊరట లభించిందని చెప్పవచ్చు. ఎందుకంటే పసిడి ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. కానీ ఇదే సమయంలో వెండి రేట్లు పుంజుకోవడం విశేషం. అయితే ఏ మేరకు తగ్గాయి, ఏ మేరకు పెరిగాయనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.దేశంలో బంగారం, వెండి ధరలు మార్కెట్‌లో ఎప్పటికప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. 24 క్యారెట్ పసిడి ధర సగటున 95 వేల స్థాయి నుంచి తగ్గడం లేదు. ఈ క్రమంలోనే మే 27, 2025న ఉదయం నాటికి బంగారం రేటు స్వల్పంగా తగ్గగా, వెండి ధరలు మాత్రం పుంజుకున్నాయి. ఈ నేపథ్యంలోనే గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం ఈరోజు–2025) ఉదయం 6.30 గంటల సమయానికి హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ బంగారం ధర 10 గ్రాములకు రూ. 400 తగ్గిపోయి రూ. 97,630కి చేరింది. 22 క్యారెట్ పసిడి ధర కూడా 10 గ్రాములకు రూ. 400 తగ్గి రూ. 89,500కి చేరుకుంది. మరోవైపు దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ గోల్డ్ రేటు 10 గ్రాముల రూ. 97,780 స్థాయికి చేరగా, 22 క్యారెట్ గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ. 89,640గా ఉంది.ఈ బంగారం ధరల్లో కూడా.. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో కూడా బంగారం ధరలు రూ. 700 తగ్గి 10 గ్రాములకు రూ. 95,650 వద్ద స్థిరపడ్డాయి. జూన్ 2025 గడువుతో ఉన్న బంగారం ధర రూ. 486 తగ్గి రూ. 95,935కి చేరింది. ఇది 0.5% పతనాన్ని సూచిస్తుంది. ఈ క్రమంలో వ్యాపారంలో బంగారం ధర రూ. 95,507 వద్ద ఇంట్రాడే కనిష్టాన్ని తాకింది. ఈ తగ్గుదలకు కారణం కామెక్స్ బంగారం ధరల్లో బలహీనత, రూపాయి విలువలో అస్థిరత అని ఎల్‌కేపీ సెక్యూరిటీస్‌కు చెందిన వీపీ రీసెర్చ్ అనలిస్ట్ జతీన్ త్రివేది అన్నారు.వెండి ధరల్లో పెరుగుదల.. బంగారం ధరలు తగ్గినప్పటికీ, వెండి ధరలు మాత్రం స్వల్పంగా పెరగడం విశేషం. ఈ క్రమంలో ఢిల్లీలో ప్రస్తుతం కిలో వెండి ధర రూ. 100 పెరిగి రూ. 1,00,100 మార్కును తాకింది. ఇక హైదరాబాద్, వరంగల్, తిరుపతి, విజయవాడలో కిలో వెండి ధర రూ. 100 పెరిగి రూ.111,100 స్థాయికి చేరుకుంది. ఇదే సమయంలో చెన్నై, కేరళ, భువనేశ్వర్, త్రివేండ్రం ప్రాంతాల్లో వెండి ధరలు రూ.111,100గా ఉన్నాయి. వారణాసి, గోవా, నోయిడా, రాజ్ కోట్, మైసూర్, సూరత్, ముంబై, పాట్నా ప్రాంతాల్లో కేజీ వెండి రేట్లు రూ. 100100గా కలవు. వెండి ధరలు రూ. 42 లేదా 0.04% పెరిగి కిలోకు రూ. 98,045 వద్ద ముగిశాయి.

ధరల పతనానికి కారణాలు.. బంగారం ధరల తగ్గుదలకు అంతర్జాతీయ మార్కెట్‌లోని కొన్ని అనేక అంశాలు కారణమయ్యాయి. అమెరికా యూరోపియన్ యూనియన్ (%జుఖ%) వస్తువులపై సుంకాల అమలును జూన్ 1 నుంచి జూలై 6 వరకు వాయిదా వేయడంతో ఆయా దేశాల్లో ఉద్రిక్తతలు తాత్కాలికంగా తగ్గాయి. దీంతో బంగారంపై ఆకర్షణ క్రమంగా తగ్గిపోయింది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆపిల్ ఇంక్‌కు ఐఫోన్‌లను అమెరికాలో తయారు చేయకపోతే 25% సుంకాలు విధిస్తామని హెచ్చరించడం కూడా మార్కెట్‌లో అనిశ్చితిని పెంచింది. గత వారం బంగారం ధరలు దాదాపు 5% పెరిగాయి. ఇది సుంకాల అనిశ్చితి, అమెరికా ఆందోళనల వల్ల సంభవించింది.




## రెండ్రోజుల లాభాలకు బ్రేక్.. 600 పాయింట్లకు పైగా కోల్పోయిన సెన్సెక్స్




అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల ప్రభావం రెండ్రోజుల లాభాలకు బ్రేక్ వేసింది. హెవీ వెయిట్ షేర్లలో అమ్మకాలతో పాటు ఆటో, ఎఫ్ఎమ్‌సీజీ, ఐటీ రంగాల నష్టాలు సూచీలను కిందకు లాగాయి. ప్రస్తుతం వెలువడుతున్న త్రైమాసిక ఫలితాలు కూడా మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నాయి.గత రెండు సెషన్లలో భారీగా లాభపడిన దేశీయ సూచీలు కిందకు దిగి వచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల ప్రభావం రెండ్రోజుల లాభాలకు బ్రేక్ వేసింది. హెవీ వెయిట్ షేర్లలో అమ్మకాలతో పాటు ఆటో, ఎఫ్ఎమ్‌సీజీ, ఐటీ రంగాల నష్టాలు సూచీలను కిందకు లాగాయి. ప్రస్తుతం వెలువడుతున్న త్రైమాసిక ఫలితాలు కూడా మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ మంగళవారం నష్టాల బాట పట్టాయి. సోమవారం ముగింపు (82, 176)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు 150 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కదలాడింది. మధ్యాహ్నం తర్వాత ఆ నష్టాలు మరింత పెరిగాయి. ఒక దశలో 1000 పాయింట్లకు పైగా కోల్పోయి 81, 121 వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరుకుంది. చివరకు 624 పాయింట్ల నష్టంతో 81, 551 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. 174 పాయింట్ల నష్టంతో 24, 826 వద్ద రోజును ముగించింది. మళ్లీ 25 వేల మార్క్ దిగువకు పడిపోయింది.సెన్సెక్స్‌లో సుప్రీమ్ ఇండస్ట్రీస్, కంటైనర్ కార్పొరేషన్, జియో ఫైనాన్షియల్స్, టిటాగర్ షేర్లు లాభాల్లో ముగిశాయి. అల్ట్రాటెక్, ఐటీసీ, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, బీఎస్ఈ లిమిటెడ్ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 87 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. బ్యాంక్ నిఫ్టీ 219 పాయింట్లు కోల్పోయింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.33గా ఉంది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## ఓట్స్–క్యాబేజి అట్లు



కావలసిన పదార్థాలు:
ఓట్స్: ఒకటిన్నర కప్పు
క్యాబేజి తురుము: ఒకటిన్నర కప్పు
మజ్జిగ: అర కప్పు
అల్లం: అంగుళం ముక్క
పచ్చిమిర్చి: నాలుగు
కొత్తిమీర: నాలుగు రెబ్బలు
ధనియాలు– జీలకర్ర పొడి: అరస్పూను
బియ్యప్పిండి: అరకప్పు
ఉప్పు: తగినంత
కారం: అరస్పూను
పసుపు: చిటికెడుు..

తయారీ విధానం: ముందుగా మజ్జిగలో ఓట్స్ వేసి కాసేపు నానబెట్టుకోవాలి. మరోవైపు మోస్తరు క్యాబేజి ముక్కను తీసుకుని సన్నగా తురిమి పెట్టుకోవాలి. అలాగే అల్లం ముక్కనూ సన్నటి తురుముగా చేసుకోవాలి. పచ్చిమిర్చిని చిన్నచిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. కొత్తిమీరను కూడా తరిగి పెట్టుకోవాలి. కొద్దిగా ధనియాలు, జీలకర్ర తీసుకుని కచ్చాపచ్చాగా పొడిచేసుకోవాలి. ఓట్స్ కాస్త నానిన తర్వాత అందులో తురిమిన క్యాబేజీని వేసి కలపాలి.తర్వాత అల్లం, పచ్చిమిర్చి, కొత్తిమీర, ధనియాలు–జీలకర్ర పొడి, ఉప్పు, కారం, పసుపు అన్నీ వేసి, బియ్యప్పిండిని కూడా కలిపి అట్టులాగా వేసేందుకు అనువుగా తయారయ్యేలా ఆ మిశ్రమానికి కాసిన్ని నీళ్లు జోడించాలి. ఇలా బియ్యప్పిండి వేయడం వల్ల అట్లు కరకరలాడుతూ వస్తాయి. పిండి కలపడం పూర్తయ్యాక పొయ్యి మీద పెనం పెట్టి కాస్త నూనె వేసుకుని అట్టుపోసుకోవడమే. ఎర్రగా కరకరలాడుతూ వచ్చే ఈ ఓట్స్ క్యాబేజి అట్లు ఎవరికైనా ఇట్టే నచ్చుతాయి.

## మ్యాగీ నూడుల్స్ విత్ ట్విస్ట్

కావలసిన పదార్థాలు
మ్యాగీ: ఒక ప్యాకెట్
బచ్చలికూర తరుగు: ఒకటిన్నర కప్పు
అల్లం ముద్ద: ఒక టీ స్పూన్
వెల్లుల్లి: ఆరు రెబ్బలు
ఉల్లిపాయ: ఒకటి
చీజ్: చిన్న క్యూబ్
నూనె: తగినంత
ఉప్పు: తగినంత
ఆవాలు, జీలకర్ర: పోపులోకి
కరివేపాకు: ఒక రెబ్బ



తయారీ విధానం: ముందుగా స్టౌ మీద నీళ్లు వేడిచేయాలి. అవి మరిగిన తర్వాత మ్యాగీ వేసుకొని ఉడబెట్టి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు కడాయిలో కొంత నూనె వేసుకొని ఆవాలు, జీలకర్ర వేసుకొని వేగనివ్వాలి. అందులో ఉల్లిపాయ, వెల్లుల్లి రెబ్బలు సన్నగా తరిగి వేసుకోవాలి. అల్లం పేస్ట్ వేసి బాగా కలపాలి. తర్వాత కరివేపాకు వేయాలి. ఇప్పుడు చిన్నగా తరిగిన బచ్చలికూర వేసి కడాయి మీద మూత పెట్టుకోవాలి.బచ్చలాకు బాగా మగ్గిన తర్వాత అందులో మ్యాగీ నూడుల్స్ వేసుకొని బాగా కలుపుకోవాలి. కొద్దిగా ఉప్పు వేసి మరోసారి కలపాలి. మ్యాగీతోపాటు వచ్చే మసాలా వేసుకోవచ్చు. లేదంటే ఒక్కో టేబుల్ స్పూన్ టమాటా సాస్, చిల్లీసాస్, సోయాసాస్ వేసుకొని కలుపుకొని ఒక నిమిషం పాటు సిమ్ మంటపై ఉంచాలి. చివరగా చీజ్ తురుము పైన వేసుకుంటే.. నోరూరించే మ్యాగీ నూడుల్స్ విత్ ట్విస్ట్ సిద్ధం.

## సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం పొందాలంటే.. ఈ ఆకుల జ్యూస్‌ను తీసుకోవాల్సిందే..!



ప్రతి ఏడాది లాగా కాకుండా ఈసారి కాస్త ముందుగానే వర్షాకాలం సీజన్ వచ్చింది. ప్రతి ఏడాది జూన్ 3వ వారంలో ఈ సీజన్ మొదలవుతుంది. కానీ మే నెల చివరి వారంలోనే అనూహ్యంగా నైరుతి రుతు పవనాలు ప్రవేశించాయి. దీంతో వాతావరణం చల్లబడింది. వేసవి తాపం నుంచి ఉపశనం లభించింది. అయితే అంతా బాగానే ఉంటుంది కానీ సీజన్ మారినప్పుడు దగ్గు, జలుబు, జ్వరం అందరినీ ఇబ్బందులకు గురి చేస్తుంటాయి. ఈ సీజన్‌లో దోమలు విజృంభిస్తాయి. దీంతో డెంగీ, మలేరియా వంటి విష జ్వరాలు కూడా ప్రబలుతుంటాయి. అయితే ఈ సీజన్ లో మన ఆరోగ్యం సురక్షితంగా ఉండాలంటే ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుకోవాల్సి ఉంటుంది. దీంతో రోగాలు, ఇన్‌ఫెక్షన్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఇమ్యూనిటీ పవర్ పెరగాలంటే అందుకు బొప్పాయి ఆకులు ఎంతగానో ఉపయోగపడతాయి.

జీర్ణ సమస్యలకు..బొప్పాయి ఆకుల పేరు చెప్పగానే అందరికీ డెంగీ జ్వరానికి సంబంధించిన ప్లేట్‌లెట్ల విషయమే గుర్తుకు వస్తుంది. డెంగీ వచ్చిన వారిలో ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గుతుంది. దీంతో బొప్పాయి ఆకుల రసం సేవించాలని వైద్యులు సూచిస్తుంటారు. దీంతో ప్లేట్‌లెట్ల సంఖ్య పెరిగి త్వరగా జ్వరం నుంచి కోలుకుంటారు. అయితే బొప్పాయి ఆకులు కేవలం ఇందుకే కాదు, ఇంకా అనేక రకాల అనారోగ్య సమస్యలకు ఔషధంగా పనిచేస్తాయి. బొప్పాయి ఆకుల జ్యూస్‌ను సేవిస్తుంటే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఈ ఆకుల జ్యూస్‌లో పపైన్, కైమోపపైన్ అనే ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి మనం తిన్న ఆహారాన్ని సులభంగా జీర్ణం చేస్తాయి. కనుక అజీర్తి ఉన్నవారు ఈ ఆకుల రసాన్ని తాగుతుంటే ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. తిన్న ఆహారంజీర్ణమై అజీర్తి తగ్గుతుంది. అలాగే గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.

షుగర్ తగ్గేందుకు..జీర్ణాశయంలో అల్సర్లు ఉన్నవారు బొప్పాయి ఆకుల రసాన్ని తాగుతుంటే ఫలితం ఉంటుంది. మలబద్దకం ఉన్నవారికి కూడా ఈ ఆకులు ఔషధంగా పనిచేస్తాయి. బొప్పాయి ఆకుల్లో పపైన్‌తోపాటు ఫ్లేవనాయిడ్స్, విటమిన్ ఇ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా పనిచేస్తాయి. అందువల్ల బొప్పాయి ఆకుల రసాన్ని తాగితే శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్, కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు, చర్మంపై దద్దుర్లు ఉన్నవారికి ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఆయా సమస్యలను వెంటనే తగ్గించుకోవచ్చు. ఈ ఆకుల రసాన్ని సేవిస్తుంటే షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయని పలువురు సైంటిస్టులు జంతువులపై చేసిన అధ్యయనాల్లో వెల్లడైంది. బొప్పాయి ఆకుల రసాన్ని సేవిస్తుంటే ఇన్సులిన్ సరిగ్గా ఉత్పత్తి అవుతుంది. దీన్ని శరీరం సక్రమంగా వినియోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది.

రోగ నిరోధక శక్తికి..బొప్పాయి ఆకుల్లో విటమిన్లు ఎ, సి, ఇలతోపాటు అనేక యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి చర్మ కణాలను రక్షిస్తాయి. దీంతో కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది చర్మం కాంతివంతంగా మారేలా చేస్తుంది. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలు, మొటిమలు పోతాయి. యవ్వనంగా కనిపిస్తారు. బొప్పాయి ఆకుల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. వివిధ రకాల ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులు రాకుండా చూస్తుంది. బొప్పాయి ఆకుల పేస్ట్‌ను జుట్టుకు నేరుగా అప్లై చేయవచ్చు. దీంతో చుండ్రు, దురద, జుట్టు రాలడం తగ్గిపోతాయి. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటుంది. ఇలా బొప్పాయి ఆకులతో అనేక లాభాలను పొందవచ్చు. అయితే బొప్పాయి ఆకుల రసాన్ని రోజుకు 2 సార్లు, పావు టీస్పూన్ మోతాదులోనే తీసుకోవాలి. ఎక్కువగా తీసుకుంటే అలర్జీలు వచ్చి వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం, విరేచనాలు అవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అలర్జీలు ఉన్నవారు ఈ జ్యూస్‌ను సేవించకూడదు.

# ఆదిమ జాతుల అస్తిత్వ పెనుకేక

%కెన్యాలో బ్రిటిష్ వలస పాలనకు, వలస పాలన అనంతరం పాలించిన స్వదేశీ పాలకుల దాష్టీకానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, చింతనాపరుడు, సామాజిక శాస్త్రవేత్త, విప్లవ రచయిత గూగీ వా థియాంగో మే 28న అమెరికా లోని జార్జియాలో కన్ను మూసాడు. ఐరోపా కేంద్రీకృత చర్చల ఆధిపత్య...

ఆదిమ జాతుల అస్తిత్వ పెనుకేక
కెన్యాలో బ్రిటిష్ వలస పాలనకు, వలస పాలన అనంతరం పాలించిన స్వదేశీ పాలకుల దాష్టీకానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, చింతనాపరుడు, సామాజిక శాస్త్రవేత్త, విప్లవ రచయిత గూగీ వా థియాంగో మే 28న అమెరికా లోని జార్జియాలో కన్ను మూసాడు. ఐరోపా కేంద్రీకృత చర్చల ఆధిపత్య ధోరణులను తమ రచనలతో, మేధా సంపత్తితో తుత్తునియలు చేసిన వారిలో ఎడ్వర్డ్ సయీద్, గూగీ వా థియాంగో ముందు వరసలో ఉంటారు. సయీద్ 1935లో పాలస్తీనాలో, గూగీ 1938లో కెన్యాలో పుట్టారు. విషాదం ఏమిటంటే, ఇద్దరూ పుట్టిన నేల మీద రక్షణ లేక, దశాబ్దాలపాటు ప్రవాసులు గానే బతికారు. 'ఓరియంటలిజం' రచనతో ఎడ్వర్డ్ సయీద్‌బీ 'డీకాలనైజింగ్ ద మైండ్', 'మూవింగ్ ద సెంటర్' రచనలతో గూగీ తమవైన మేధా తాత్త్విక మార్గాల్ని రహదారులుగా వేసారు. ఈ ఇద్దరి ప్రస్తావనా లేకుండా ఆధునిక సామాజిక శాస్త్రాలు అసంపూర్ణం.

మూల వాసుల మౌఖిక గాథలను పారవశ్యంతో ప్రపంచ యవనిక మీద నిలబెట్టిన సాహసి గూగీ. తండ్రి థియాంగో 'గికుయు' తెగకు చెందిన ఒక విస్తాపితుడు, ఇద్దరు అన్నలు 1950ల్లో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన మౌ మౌ సాయుధ పోరాటంలో అమరులు. గూగీ బాల్యం ఈ సాయుధ పోరాటం నేపథ్యంగా గడిస్తే, యవ్వనం స్వీయపాలన వచ్చాక కొనసాగిన నియంతల పాలన నేపథ్యంగా గడిచింది. ఆంగ్ల సాహిత్యం చదువుకుని నైరోబి విశ్వవిద్యాలయంలో అధ్యాపకుడిగా వృత్తి జీవితం మొదలుపెట్టాడు. అధ్యాపకుడిగా ఉన్న కాలంలోనే ఆయనపై రాజ్యం కన్నెర్ర చేసింది. దీనికి కారణం వలస పాలన అనంతరం కెన్యా పాలకుల దాష్టీకాలపై ఆయన చేసిన రచనలు. మొదట 'జేమ్స్ గూగీ' పేరుతో ఇంగ్లీషులో రచనలు చేసిన గూగీ తదనంతరం కాలంలో వలసవాద చిహ్నమైన 'జేమ్స్'ను తన పేరు నుండి తొలగించుకున్నాడు. ఇంగ్లీషును వదిలి మాతృభాషలైన 'గికుయు', 'స్వాహిలి' భాషలలో రాయటం మొదలుపెట్టాడు. ఈ నిర్ణయం తోనే ఆయన సాహిత్య రాజకీయ కార్యాచరణ మొదలైంది. ఆ క్రమంలో స్థానిక భాషలకు మౌఖిక సాహిత్యం ఎంత ముఖ్యమో బలంగా వాదించాడు. ఒక దశలో ఇంగ్లీష్ డిపార్టుమెంటులను రద్దు చేయాలి అనేదాకా పోయాడు.

పంతొమ్మిది వందల యాభైలలో సాయుధ రాజకీయాల తర్వాత, కెన్యా వలస పాలన నుంచి విముక్తం అయ్యాక, డెబ్బయ్యవ దశకంలో తన సహచర నాయకులు పాలకులుగా మారడం మూలంగా, గూగీ బలవంతపు ప్రవాసిగా మారాల్సి వచ్చింది. మాతృదేశాన్ని వదిలిన తర్వాత దశాబ్దాలపాటు ప్రవాసి గానే బతికాడు. అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాలో తులనాత్మక సాహిత్యం %–% అనువాద విభాగానికి అధిపతిగా పనిచేశాడు.

పూర్వీకులు వారసత్వంగా కాపాడుకున్న అపారమైన జానపథ కథలు, ఇతిహాసాలతోపాటు, కెన్యా సాయుధ పోరాటం భూమికగా పనిచేసిన గెరిల్లా వీరుల సాహస గాథలే గూగీ రచనల సారం. కెన్యా దేశంపై వలస పాలన తెచ్చిమోపిన ఆంగ్ల విద్య ఎలా స్థానిక భాషలను, సంస్కృతులను ధ్వంసం చేసిందో ఆయన ప్రతి రచన లోనూ చూడగలం. వలసవాద అణచివేతను ఆయనతోపాటు ఆయన సృష్టించిన పాత్రలూ ఎదుర్కోవటం ఒక విశేషం. 'మాటిగిరి' అనే నవలలో మాటిగిరి పాత్ర మీద పోలీసులు లుక్ అవుట్ నోటీసు కూడా ఇచ్చారు! ఆయన రచనల్లోని పాత్రలు కూడా పాలకులను వణికించాయంటే వాటి బలాన్ని, ప్రాసంగికతను అర్థం చేసుకోవచ్చు.

'వీప్ నాట్, చైల్డ్', 'ద రివర్ బిట్వీన్', 'అ గ్రైన్ ఆఫ్ వీట్', 'పెటల్స్ ఆఫ్ ద బ్లడ్', 'డెవిల్ ఆన్ ద క్రాస్', 'మాటిగిరి', 'విజార్డ్ ఆఫ్ క్రౌ' వంటి నవలలతో బాటు కథలు, నాటకాలు, 'డి కాలనైజింగ్ ద మైండ్', 'పెన్ పాయింట్స్ అండ్ గన్ పాయింట్స్', 'బారెల్ ఆఫ్ పెన్', 'మూవింగ్ ద సెంటర్' వంటి నాన్ ఫిక్షన్, జైలు డైరీ, యుద్ధకాలం నాటి జ్ఞాపకాలు... మొదలైనవి గూగీ ప్రసిద్ధ రచనలు. "చరిత్రలో భాష సంస్కృతులనేవి ప్రజల సామూహిక జ్ఞాపకాల నిధి" అంటాడు గూగీ. పూర్వీకులు వారసత్వ సంపదగా కాపాడుకుంటూ వచ్చిన ఆ నిధిని పాశ్చాత్య వలసవాదం, భాషా సామ్రాజ్యవాదం కబళిస్తున్నాయి అంటూ, ఆంగ్ల భాషా సాహిత్యాల స్థానే అంతరించిపోతున్న స్థానిక మూలవాసుల భాషలను అధ్యయనం చేయాలి అని బలంగా వాదించాడు.



వలస వాదం తెచ్చిన క్రైస్తవ మతం, పాశ్చాత్య విద్య స్థానిక తెగల మధ్య ఎలాంటి అంతర్గత విభేదాలను, సాంస్కృతిక వైరుధ్యాలను పెంచి పోషిస్తున్నాయో, ఆ రెండు సమాజాల మధ్య పారుతున్న నది సజీవమైన జీవన విధానాన్ని ఎలా కాపాడుకుంటూ వస్తున్నదో 'ద రివర్ బిట్వీన్' నవలలో చూడగలం. ఇది కెన్యా దేశ కథ మాత్రమే కాదు, ప్రపంచవ్యాప్తంగా అంతరించిపోతున్న జాతులు, వారి బాషా సంస్కృతుల వలపోత. ఈ ప్రపంచంలో నల్లవాడిని తెల్లవాడు, స్త్రీని పురుషుడు, కూలీని రైతు క్రమానుగతంగా దోపిడీ చేస్తున్నారుబీ వీరందరిలోనూ నల్ల జాతి స్త్రీ, వ్యవసాయ కూలీ అత్యంత వ్యవస్థీకృత హింసకు బలవుతున్నారు అంటాడు 'విజార్డ్ ఆఫ్ క్రౌ' నవలలో.

ఇరవై తొమ్మిదేళ్ళ కిందట హైదరాబాద్‌లో అఖిల భారత విప్లవ సాంస్కృతిక సంస్థ జాతుల సమస్య మీద నిర్వహించిన సదస్సులో పాల్గొనటానికి గూగీ ఈ దేశం వచ్చాడు. హుస్నాబాద్‌లో అమరుల స్మృతిలో నిర్మించుకున్న ఆసియాలోనే అతిపెద్దదైన స్థూపాన్ని పారవశ్యంతో చూసాడు. "మీకు కనీసం అమరుల జ్ఞాపకాలను నిలబెట్టుకునే స్వేచ్ఛ అయినా ఉంది," అని సంతోష పడ్డాడు. ఆనాటికే తాను కెన్యా విడిచి అమెరికాలో ప్రవాసిగా బ్రతుకుతున్న వైనాన్నీ, పుట్టిన నేల మీద 'మౌ మౌ' సాయుధ పోరాట కాలంలో ప్రాణాలను కోల్పోయిన సహచరులనూ యాది చేసుకున్నాడు. మళ్ళీ ఏడేళ్ళ క్రితం 2018లో హైదరాబాద్ వచ్చాడు. అప్పుడు తన బాల్య యాది చద్దిమూటను వెంట పెట్టుకుని వచ్చాడు. గూగీ కథ వింటుంటే బస్తర్ అడవుల్లోని ఆదివాసీ గూడేల్లో, తెలంగాణ మారుమూల పల్లెల్లో నీకూ నాకూ ఎదురైన ఆకలి, అవమానం, పీడన అంతా అద్దం ముందు నిలబడినట్టు ఉంటుంది.

భాషా సామ్రాజ్య వాద పెత్తనం, యూరో సెంట్రిక్ ఆలోచనల శవ పేటికకు కొట్టిన మేకులు గూగీ రచనలు. స్వాభిమాన, ప్రతిఘటన పోరాటాలు ఉన్న ప్రతిచోటా ఆయన రచనలు అనువాదం అయ్యాయి. లక్షలాది అభిమానులకు, వేలాదిమంది పరిశోధకులకు కరదీపికగా మారాయి. ఆయన పరంపరకు వేలాదిమంది వారసుల పుట్టుకొచ్చారు. ఆయన స్ఫూర్తితో ఛిద్రమైన తమ మూలాలను, కోల్పోయిన పూర్వీకుల జాడలను అక్షరీకరిస్తున్నారు. అంతేకాదు, ఆయన నలుగురు పిల్లలు కూడా రచనలను ప్రచురించారు. ఆయన కొడుకు ముకోమా వా థియాంగో పేరు మోసిన అకడమిక్. ఆఫ్రికన్ నవలా వికాసం, అస్తిత్వ రాజకీయాల మీద సాధికారత కలిగిన బుద్ధిజీవి.

"నిన్ను నీవు సజీవంగా ఉంచుకోవటానికి ప్రతిఘటన ఉత్తమమైన మార్గం. అన్యాయాన్ని తిరస్కరించటమనే చిన్నపాటి రూపంలోనైనా సరే ప్రతిఘటించాలి. నీ మార్గం సరైనదని నువ్వు నమ్మితే, నీ నమ్మకాలపై నువ్వు స్థిరంగా నిలబడితే, అవే నీ ఉనికిని కాపాడతాయి," అని గూగీ బలంగా నమ్మాడు. ప్రపంచవ్యాప్తంగా పోరాడే జనుల పక్షాన తన రచనలను ఒక మద్దతు వాక్యంగా నిలబెట్టాడు. బాధిత స్వరంలో ఆయన రాజేసిన కొలిమి కెన్యన్ వాడల నుంచి బస్తర్ అడవుల దాకా సజీవం గానే ఉంది.

# ప్రతీ పదంపై నిఘా.. 5 నిమిషాలకో స్క్రీన్‌షాట్

## ప్రజలు ఏ యాప్ చూస్తున్నదీ, ఏమేం చేస్తున్నదీ అధికారులకు తెలిసిపోయేలా రహస్య ఏర్పాట్లు

## ఉత్తర కొరియా నుంచి స్మగుల్ అయిన స్మార్ట్‌ఫోన్‌ను పరిశీలించి బీబీసీ కథనం

న్యూఢిల్లీ, జూన్ 1: మన ఫోన్‌లో ఏదైనా మన వ్యక్తిగతం.. సోషల్ మీడియా మొదలు అంతర్జాతీయ వెబ్‌సైట్ల దాకా అందులో ఏం చూసేదీ మనిష్టం. కానీ ఉత్తరకొరియాలో మాత్రం ఫోన్ అంటే ఓ నిఘా సాధనం. ఫోన్‌లో ఏం చూస్తున్నదీ, ఏం చేస్తున్నదీ క్షణక్షణం ప్రభుత్వానికి తెలిసిపోతుంది. చివరికి ఫోన్‌లో టైప్ చేసే పదాలపైనా నిఘా ఉంటుంది. ఆ పదాలు ఆటోమేటిగ్గా వేరే పదాల కింద మారిపోతాయి. ఉత్తరకొరియా నుంచి బయటికి స్మగ్లింగ్ చేసిన ఒక స్మార్ట్‌ఫోన్‌ను క్షుణ్ణంగా పరిశీలించిన బీబీసీ ఆ వివరాలతో ఓ కథనం ప్రచురించింది. ఉత్తర కొరియాలో స్మార్ట్‌ఫోన్లన్నీ ప్రత్యేకంగా ప్రొగ్రామింగ్ చేసి ఉంటాయి. సమాచారం ఏదైనా ఆటోమేటిగ్గా సెన్సార్ అవుతుంది. ముఖ్యంగా దక్షిణ కొరియాకు చెందిన భాష, సంస్కృతి, ఇతర అంశాలపై నిషేధం ఉంటుంది. ఉదాహరణకు ఫోన్‌లో దక్షిణ కొరియా అని టైప్ చేస్తే.. దానంతట అదే 'పప్పెట్ స్టేట్ (తోలుబొమ్మ దేశం)' అని మారిపోతుంది. అమెరికా చెప్పినట్టల్లా ఆడే పప్పెట్ స్టేట్ దక్షిణ కొరియా అని ఉత్తరకొరియా నియంతృత్వ పాలకుడు కిమ్‌జోంగ్ ఉన్ తరచూ విమర్శిస్తుంటారు. ఇక దక్షిణ కొరియాలో మగ స్నేహితులను పిలిచే 'ఒప్పా' అనే పదం టైప్ చేస్తే.. 'కామ్రేడ్'గా మారిపోతుంది. 'తోటివారిని పిలిచేందుకు కేవలం ఈ పదం మాత్రమే వాడాలి' అనే హెచ్చరిక కూడా కనిపిస్తుంది. అంతేకాదు.. ప్రతి ఐదు నిమిషాలకోసారి ఫోన్ దానంతట అదే స్క్రీన్‌షాట్ తీసుకుని, రహస్య ఫోల్డర్‌లో సేవ్ చేస్తుంది. ఫోన్ వాడేవారు వాటిని చూడలేరు. కేవలం ప్రభుత్వ అధికారులకు మాత్రమే యాక్సెస్ ఉంటుంది.

ప్రభుత్వం అనుమతించిన సమాచారమే దిక్కు.

ఉత్తర కొరియాలో ఫోన్లతోపాటు రేడియోలు, టీవీలు కూడా కేవలం ప్రభుత్వం అనుమతించిన కంటెంట్ మాత్రమే అందేలా ప్రొగ్రామింగ్ చేసి ఉంటాయి. ఫోన్లలో పరికరాలను మార్చడానికి వీలు లేకుండా సీల్ చేస్తారు. దీనిని మార్చడానికిగానీ, విదేశాల కంటెంట్‌ను చూడటానికి గానీ ప్రయత్నిస్తే తీవ్రమైన నేరంగా పరిగణిస్తారు. దక్షిణ కొరియాకు చెందిన కె-పాప్ వీడియోలు, సినిమాలను చూసినందుకు, ఇతరులకు పంపినందుకు ఇటీవల ఓ 22 ఏళ్ల యువకుడిని అధికారులు బహిరంగంగా కాల్చిచంపారు. ఈ నియంత్రణలతో ఉత్తర కొరియా ప్రజలకు బయటి ప్రపంచంలో ఏం జరుగుతోందో, పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలిసే అవకాశం ఉండదు.



# ప్రచారం కాదు, శత్రువుపై దృష్టిపెట్టండి..

## మోదీకి ఖర్గే సలహా



బెంగళూరు: ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభల్లో చేస్తున్న ప్రసంగాలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పందించారు. ప్రస్తుతం ఎన్నికల ప్రచారాలకు ప్రధాని దూరంగా ఉంటూ శత్రువుపై దృష్టిసారించాలని సూచించారు.

బెంగళూరులో ఆదివారంనాడు మీడియాతో ఖర్గే మాట్లాడుతూ, ఆయన (మోదీ) ఇచ్చే ప్రతి ప్రకటనకు తాను స్పందించాలని అనుకోవడం లేదని చెప్పారు. అయితే ఇటీవల ఆయన ఇస్తున్న బహిరంగ ప్రకటనలు, రాజకీయాల కార్యకాలాపాలను దృష్టిలో ఉంచుకుని తాను ఒక సూచన చేస్తున్నానని అన్నారు. ప్రస్తుతానికి కొంతకాలం ఆయన ఎన్నికల ప్రచారాలకు దూరంగా ఉంటూ దేశంపై దృష్టి సారించాలని అన్నారు. సైన్యానికి పూర్తి స్వేచ్ఛనిచ్చామంటూ గతంలో చెప్పిన ప్రధాని మోదీ ఇప్పుడు అంతా తానే చేశానని చెప్పుకోవడం ఏమిటిని ప్రశ్నించారు. సొంత గొప్పలు చెప్పుకోవడం మంచిది కాదన్నారు. దానికి బదులుగా శత్రువుపై దృష్టి సారించాలని సూచించారు. సాయుధ బలగాలకు తమ పూర్తి సహకారం ఉంటుందని ఖర్గే చెప్పారు.

ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన తాజా పరిణామాలపై మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రతినిధి బృందం కన్సల్టేషన్స్ కోసం విదేశాలకు వెళ్లిందని చెప్పారు. వాళ్లు వచ్చేంత వరకూ ఆ వివరాలు మాట్లాడటం సరికాదని అన్నారు.

ఆపరేషన్ సిందూర్‌ను కూడా వదల్లేదు.. మమతా బెనర్జీపై అమిత్‌షా ఫైర్
%ూదీచీ ,ాబఎ్రీఅంష్ట్ర ఇఖ్వ – జీబఅ 01 , 2025 ఎ 06:13ాివీ

%కోల్‌కతాలోని నేతాజీ ఇండోర్ స్టేడియంలో బీజేపీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి అమిత్‌షా ఆదివారం నాడు మాట్లాడుతూ, రాష్ట్రంలో రాబోయే ఎన్నికలు బెంగాల్ భవిష్యత్తును మాత్రమే కాకుండా జాతి భద్రతను నిర్ణయించే ఎన్నికలని అన్నారు. బంగ్లాదేశీయుల కోసం దేశ సరిహద్దులను మమతా బెనర్జీ తెరిచిపెట్టారని ఆరోపించారు.

కోల్‌కతా: ముస్లింల ఓటు బ్యాంకు కోసమే ఆపరేషన్ సిందూర్ , వక్ఫ్ సవరణ చట్టాన్ని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యతిరేకిస్తున్నారని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా (%ూఎ్ ాష్ట్రుష్ట్ర%) అన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు వ్యతిరేకంగా మాట్లాడటం ద్వారా ఈ దేశంలోని తల్లులు, సోదరీమణులను అగౌరవపరుస్తున్నారని తప్పుపట్టారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర మహిళలంతా ముఖ్యమంత్రికి, టీఎంసీకి గట్టి గుణపాఠం చెప్పాలన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ రాజకీయం చేస్తున్నాయని మమతాబెనర్జీ ఇటీవల ఆరోపించారు.

జాతి భద్రతను నిర్ణయించే ఎన్నికలు

కోల్‌కతాలోని నేతాజీ ఇండోర్ స్టేడియంలో బీజేపీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి అమిత్‌షా ఆదివారం నాడు మాట్లాడుతూ, రాష్ట్రంలో రాబోయే ఎన్నికలు బెంగాల్ భవిష్యత్తును మాత్రమే కాకుండా జాతి భద్రతను నిర్ణయించే ఎన్నికలని అన్నారు. బంగ్లాదేశీయుల కోసం దేశ సరిహద్దులను మమతా బెనర్జీ తెరిచిపెట్టారని ఆరోపించారు. చొరబాటుదారులను రాష్ట్రంలోకి అనుమతిస్తున్నారని, వారిని అడ్డుకోవడం ఆమె వల్ల కాదని, ఒక్క బీజేపీ ప్రభుత్వం మాత్రమే ఆపని చేయగలదని చెప్పారు. సరిహద్దుల్లో బీఎస్ఎఫ్ ఆపరేషన్, కంచె కోసం భూములు కేటాయించమని అడిగినా ఆమె కేటాయించలేదని మండిపడ్డారు. అందువల్లే చొరబాట్లు కొనసాగుతున్నాయని ఆరోపించారు. 'అధికారం కోసం, ఓటు బ్యాంకు పెంచుకునేందుకు ఇవన్నీ చేస్తున్నారు. మీ తర్వాత మీ మేనల్లుడు సీఎం కావచ్చు. కానీ ఇదెంతమాత్రం కొనసాగనీయరాదు' అని అమిత్‌షా అన్నారు.

2026లో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే

బెంగాల్‌లో ఏళ్ల తరబడి కమ్యూనిస్ట్ పాలన నడిచిందని, ఆ తర్వాత 'మా, మాటీ, మానుష్' నినాదంతో మమతాబెనర్జీ అధికారంలోకి వచ్చారన్నారు. అయితే ఆమె నాయకత్వంలో బంగ్లా చొరబాట్లు, మహిళలపై నేరాలు, నేరపూరిత ఘటనలు, బాంబు పేలుళ్ల ఘటనలు పెరిగాయని అమిత్‌షా ఆరోపించారు. మమతా బెనర్జీ పగ్గాలు చేపట్టాక వందలాది మంది బీజేపీ కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారని, దీదీని సాగనంపే సమయం వచ్చిందని అన్నారు. పశ్చిమ బెంగాల్ 2026 ఎన్నికల్లో ప్రభుత్వాన్ని బీజేపీ ఏర్పాటు చేస్తుందని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు.



# విస్తరణ బాటలో విమానయాన సంస్థలు

## 30 ఏ350 విమానాలకు ఇండిగో ఆర్డర్

## అదేబాటలో ఎయిర్ ఇండియా!

న్యూఢిల్లీ: విమానాల తయారీ సంస్థలైన ఎయిర్‌బస్, బోయింగ్‌లకు భారత్ అతిపెద్ద మార్కెట్‌గా మారుతోంది. ఇండిగో ఎయిర్‌లైన్స్.. ఎయిర్‌బస్ నుంచి మరో 30 ఏ350 రకం విమానాలు కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఢిల్లీలో జరుగుతున్న ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ (ఐఏటీఏ) సదస్సుకు హాజరైన సందర్భంగా ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్ ఈ విషయం వెల్లడించారు. గత ఏడాది ఏప్రిల్‌లోనూ ఇండిగో.. ఎయిర్‌బస్ నుంచి 30 ఏ350 రకం విమానాలు కొనేందుకు ఆర్డర్ పెట్టింది. తాజా ఆర్డర్‌తో ఎయిర్‌బస్ నుంచి ఇండిగో కొనే ఏ350 విమానాల సంఖ్య 60కి చేరింది. ఇండిగో ఈ విమానాలను విదేశాల్లోని సుదూర ప్రాంతాలకు నడుపుతుంది. వ్యాపార విస్తరణలో భాగంగా ఇండిగో రానున్న సంవత్సరాల్లో 900కు పైగా కొత్త విమానాలను సమకూర్చుకోనుంది.

ఎయిర్ ఇండియా 200 విమానాలకు!

టాటాల నిర్వహణలోని ఎయిర్ ఇండియా (ఏఐ) కూడా పెద్దఎత్తున విస్తరణ చేపడుతోంది. ఇందుకోసం పెద్ద మొత్తంలో కొత్త విమానాల కొనుగోలుకు సిద్ధమవుతోంది. ఇందుకోసం ఇప్పటికే ఎయిర్‌బస్, బోయింగ్ కంపెనీలతో కంపెనీ చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. ఈ ఆర్డర్ కూడా దాదాపు 200 విమానాల వరకు ఉంటుందని భావిస్తున్నారు. ఎయిర్‌బస్, బోయింగ్ నుంచి 470 విమానాల కొనుగోలుకు ఏఐ ఇప్పటికే ఒప్పందాలు కుదుర్చుకుంది. పెరుగుతున్న గిరాకీని దృష్టిలో ఉంచుకుని ప్రయాణికులతో పాటు సరుకు రవాణా కోసం కొత్త విమాన సర్వీసులు ప్రారంభిస్తామని కంపెనీ సీఈఓ, ఎండీ క్యాంప్‌బెల్ విల్సన్ ఐఏటీఏ సదస్సులో ప్రకటించడం ఇందుకు మరింత బలం చేకూరుస్తోంది. 2028కల్లా దేశీయ విమానయాన మార్కెట్లో కనీసం 30 శాతం వాటా సాధించడమే తమ లక్ష్యమన్నారు.

పెరుగుతున్న భాగస్వామ్యాలు

మరోవైపు మన దేశానికి చెందిన విమానయాన సంస్థలు విదేశీ విమానయాన సంస్థలతో భాగస్వామ్య ఒప్పందాలు కుదర్చుకుంటున్నాయి. తాజాగా ఇండిగో.. డెల్టా ఎయిర్‌లైన్స్, ఎయిర్ ఫ్రాన్స్-కేఎల్ఎం, వర్జిన్ అట్లాంటిక్ సంస్థలతో భాగస్వామ్యం ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో యూరప్, ఉత్తర అమెరికా ఖండాల్లో దేశాలతో ఇండిగోకు మరింత కనెక్టివిటీ ఏర్పడుతుంది. దీంతో టిక్కెట్ల బుకింగ్‌లో ఈ సంస్థలన్నీ పరస్పరం సహకరించుకుంటాయి. ఇండిగో ఎయిర్‌లైన్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రపంచంలోని 10 ప్రముఖ నగరాలకు విమాన సర్వీసులు ప్రారంభించబోతున్నట్టు ప్రకటించింది. కాగా ఎయిర్ ఇండియా.. టాటా గ్రూప్ చేతికి వచ్చిన తర్వాత 20 అంతర్జాతీయ విమానయాన సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది.

# మే నెల జీఎస్‌టీ వసూళ్లు రూ 2.01 లక్షల కోట్లు

## ఏపీలో రూ.3,803 కోట్లు, తెలంగాణలో రూ.5,310 కోట్లు

న్యూఢిల్లీ: జీఎసటీ వసూళ్ల జోరు కొనసాగుతోంది. గత నెల (మే)లో జీఎసటీ వసూళ్లు రూ.2.01 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. గత ఏడాది ఇదే కాలంలో వసూలైన రూ.1,72,739 కోట్లతో పోలిస్తే ఇది 16.4 శాతం ఎక్కువ. అయితే ఈ ఏడాది ఏప్రిల్‌లో రికార్డు స్థాయిలో వసూలైన రూ.2.37 లక్షల కోట్లతో పోలిస్తే మాత్రం ఇది రూ.36,000 కోట్లు తక్కువ. మే నెలలో వసూలైన రూ.2.01 లక్షల కోట్ల జీఎసటీలో రూ.35,434 కోట్లు సీజీఎసటీ రూపంలో, రూ.43,902 కోట్లు ఎస్‌జీఎసటీ రూపంలో, రూ.1.09 లక్షల కోట్లు ఐజీఎసటీ రూపంలో వసూలయ్యాయి. సెస్సు కింద మరో రూ.12.879 కోట్లు వసూలయ్యాయి.

తెలుగు రాష్ట్రాల్లో: గత నెల రెండు తెలుగు రాష్ట్రాల నుంచి జీఎసటీ కింద రూ.9,113 కోట్లు వసూలయ్యాయి. ఇందులో ఆంధ్రప్రదేశ్ నుంచి రూ.3,803 కోట్లు వసూలు కాగా, తెలంగాణ నుంచి రూ.5,310 కోట్లు వసూలయ్యాయి. గత ఏడాది మే నెలతో పోలిస్తే తెలంగాణలో జీఎసటీ వసూళ్లు ఆరు శాతం పెరగ్గా, ఏపీలో రెండు శాతం తగ్గాయి.




## వరుసగా మూడోసారి వడ్డీ రేట్ల కోత

### 4 నుంచి ఆర్‌బీఐ ఎంపీసీ భేటి



ముంబై: దేశంలో ద్రవ్యోల్బణం అదుపులో ఉన్న నేపథ్యంలో వృద్ధికి ఊతం ఇచ్చేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) ఈ వారంలో మరోసారి రేట్ల కోత ప్రకటించే ఆస్కారం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అదే జరిగితే వరుసగా మూడోసారి ఆర్‌బీఐ కీలక రెపో రేటును తగ్గించినట్టవుతుంది. ప్రపంచంలో నెలకొన్న అస్థిరతల నేపథ్యంలో ఈసారి కూడా వృద్ధికి ఊతం ఇచ్చేందుకే ఆర్‌బీఐ మొగ్గు చూపవచ్చని వారి అభిప్రాయం. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా సారథ్యంలోని ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) ద్వైమాసిక సమావేశం వచ్చే బుధవారం (4వ తేదీ) నుంచి శుక్రవారం (6వ తేదీ) వరకు జరగనుంది. శుక్రవారం ఉదయం ఎంపీసీ నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ మల్హోత్రా ప్రకటిస్తారు. ఆర్‌బీఐ ఇప్పటికే ఫిబ్రవరి, ఏప్రిల్ నెలల్లో జరిగిన సమావేశాల్లో 2 విడతలుగా 0.50% మేరకు రెపో రేటును తగ్గించడంతో ప్రస్తుతం అది 6% వద్ద ఉంది.

# ఆచితూచి అడుగేయండి





ఈ వారం దేశీయ స్టాక్ మార్కెట్ల గమనం అంతర్జాతీయ పరిణామాలపై ఆధారపడి ఉంది. దేశీయ జీడీపీ వృద్ధి రేటు అంచనాలకు తగ్గట్టుగా ఉండటం సానుకూల అంశం. అల్యూమినియం, స్టీల్ దిగుమతులపై ట్రంప్ సుంకాలు...

ఆచితూచి అడుగేయండి
ఈ వారం దేశీయ స్టాక్ మార్కెట్ల గమనం అంతర్జాతీయ పరిణామాలపై ఆధారపడి ఉంది. దేశీయ జీడీపీ వృద్ధి రేటు అంచనాలకు తగ్గట్టుగా ఉండటం సానుకూల అంశం. అల్యూమినియం, స్టీల్ దిగుమతులపై ట్రంప్ సుంకాలు మరింత పెంచుతామని ప్రకటించటం, ఆయా దేశాల మధ్య ఉద్రిక్తతలతో అనిశ్చితికి అవకాశం ఉంది. ప్రస్తుతం కన్సాలిడేట్ అవుతున్న నిఫ్టీ 25,000 ఎగువన నిలదొక్కుకోవటం అత్యంత కీలకం. ఈవారం బ్యాంకింగ్, ఫైనాన్స్, రైల్వే వ్యాగన్స్, షిప్ బిల్డింగ్, ఫిన్‌టెక్ షేర్లు బుల్లిషగా కనిపిస్తున్నాయి.

స్టాక్ రికమండేషన్స్

జైడస్ లైఫ్‌సైన్సెస్: ఏడాది కాలంగా డౌన్‌ట్రెండ్‌లో పయనిస్తున్న ఈ కౌంటర్‌లో ఫిబ్రవరి నుంచి మంచి బేస్ ఏర్పడింది. అక్యుములేషన్ కొనసాగుతోంది. ప్రైస్ యాక్షన్ టైట్‌గా కనిపిస్తోంది. మూమెంటమ్ టర్న్ అరౌండ్ అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. గత శుక్రవారం రూ.930 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో ఇన్వెస్టర్లు రూ.910 పై స్థాయిలో పొజిషన్ తీసుకుని రూ.1,050 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.880 స్థాయిని కచ్చితమైన స్టాప్‌లాస్‌గా పెట్టుకోవాలి.

ఎటర్నల్: ఆరు నెలలుగా ఈ షేరు అక్యుములేషన్ జోన్‌లో చలిస్తోంది. ప్రస్తుతం మూమెంటమ్, డెలివరీ క్రమంగా పెరుగుతోంది. సంస్థాగత ఇన్వెస్టర్లు ఈ షేరుపై ఆసక్తి చూపిస్తున్నారు. గత శుక్రవారం రూ.238 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.230 వద్ద ఎంటరై రూ.285 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.210 స్థాయిని స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.

ఎస్‌బీఐ: ఈ కౌంటర్‌లో ప్రైస్ యాక్షన్ ఆసక్తికరంగా కనిపిస్తోంది. మూమెంటమ్, డెలివరీ క్రమంగా పెరుగుతున్నాయి. గత వారం గరిష్టాన్ని బ్రేక్ చేసింది. గత శుక్రవారం రూ.812 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో ఇన్వెస్టర్లు రూ.800 స్థాయిలో ఎంటరై రూ.880 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు.అయితే రూ.775 స్థాయిని కచ్చితమైన స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.

అనంత్‌రాజ్: ఈ రియల్టీ కంపెనీ షేరు ప్రస్తుతం 10,20,50 ఈఎంఏ పై స్థాయిల్లో చలిస్తోంది. షార్ట్‌టర్మ్, మీడియం టర్మ్ మూమెంటమ్ చాలా బాగుంది. గత శుక్రవారం రూ.561 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.550 ఎగువన పొజిషన్ తీసుకుని రూ.660 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.525 స్థాయిని స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.

పేటీఎం: ప్రస్తుతం ఈ కౌంటర్‌లో కన్సాలిడేషన్ కొనసాగుతోంది. కొన్ని రోజులుగా రూ.850-900 శ్రేణిలో చలిస్తోంది. రూ.900, రూ.1,000 వద్ద బలమైన నిరోధం ఉంది. వీటిని అధిగమిస్తే మరింత పుంజుకోవటంఖాయం. 55 రోజుల రిలేటివ్ స్ట్రెంత్ మెరుగ్గా ఉంది. గత శుక్రవారం రూ.890 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.880 శ్రేణిలో పొజిషన్ తీసుకుని రూ.960 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.850 స్థాయిని కచ్చితమైన స్టాప్‌లాస్‌గా పెట్టుకోవాలి.

# ముంబై పై సూపర్ విక్టరీ..

## ఫైనల్‌కు పంజాబ్ కింగ్స్

ఐపీఎల్ 2025 క్వాలిఫయర్ 2లో పంజాబ్ కింగ్స్ చరిత్రలో ఓ కొత్త అధ్యాయం లిఖించింది. ముంబై ఇండియన్స్ నిర్దేశించిన 204 పరుగుల భారీ లక్ష్యాన్ని 19 ఓవర్లలోనే ఛేదించి 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో పంజాబ్ తొలిసారి ఐపీఎల్ ఫైనల్‌కు అడుగుపెట్టింది.

పంజాబ్ చరిత్రాత్మక ఛేదన:

204 పరుగుల లక్ష్యం సునాయాసం కాదన్న అంచనాలు అందరిలోనూ ఉన్నా, పంజాబ్ బ్యాటర్లు అందరి అంచనాలను తలకిందులు చేశారు. ఓపెనర్లు ప్రియాన్ష్ ఆర్య (20) జోష్ ఇంగ్లిష్ (38) బలమైన ఆరంభం అందించారు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 18 బంతుల్లో 42 పరుగుల భాగస్వామ్యం అందించి%ొా% ఛేదనకు దారి చూపించారు.

ఆ తరువాత వచ్చిన కెప్టెన్ శ్రేయస్ అయ్యార్ విజృంభించారు. వరుస బౌండరీలతో కొండంత స్కోర్ ను కరిగించాడు. మొత్తం 41 బంతులు ఎదుర్కున్న శ్రేయస్ 5 ఫోర్లు, 8 సిక్సుల సాయంతో 87 పరుగులు చేసి నాటౌట్ గా ఇన్నింగ్స్ ముగించాడు. అతనికి తోడు నేహాల్ వధేరా కూడా విరుచుకుపడ్డాడు. 29 బంతుల్లో 78 పరుగులతో ఆకట్టుకున్నాడు.

ముంబై ఇన్నింగ్స్:

టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత ఓవర్లలో 203/6 పరుగులు చేసింది. జానీ బెయిర్‌స్టో (38), తిలక్ వర్మ (44), సూర్యకుమార్ యాదవ్ (44) తమ బ్యాటింగ్‌తో ముంబైకి బలమైన స్కోరు అందించారు. చివర్లో నమన్ ధీర్ 18 బంతుల్లో 37 పరుగులతో ముంబై స్కోరు 200 దాటేలా చేశాడు.

పంజాబ్ బౌలింగ్‌లో అజ్మతుల్లా ఒమర్జాయ్ 2 వికెట్లతో రాణించగా, జేమీసన్, స్టోయినిస్, వైషాక్, చాహల్ తలా ఒక్కో వికెట్ పడగొట్టారు.




## అంతర్ జిల్లా ఈత పోటీలలో
# కర్నూలు యువకుల ప్రతిభ




కర్నూలు బ్యూరో, : పల్నాడు జిల్లా నరసరావుపేట 11వ సీనియర్ అంతర్ జిల్లా ఈత పోటీల్లో కర్నూలు జిల్లా ఈత క్రీడాకారుల ప్రతిభ కనబరిచారు.

వెంకటేష్ అనే యువకుడు 50 మీటర్స్ బ్యాక్ స్ట్రోక్ గోల్డ్, 50 ఫ్రీ స్టయిల్ గోల్డ్ 100 బ్యాక్ స్ట్రోక్ గోల్డ్, 50 ఫ్లై సిల్వర్, సామ్య తంజిన్ 50 ,100 ,బటర్లై, సిల్వర్ 200 ఇండివిజల్ మెడ్లై సిల్వర్ 50 మీటర్స్ ఫ్రీ స్టైల్ సిల్వర్ 200 ఫ్రీ స్టైల్ గోల్డ్, పి. హేమలత 800 ఫీ స్టైల్ గోల్డ్, 100 మీటర్స్ బ్రెస్ట్ స్ట్రోక్ సిల్వర్, 200 బ్యాక్ స్ట్రోక్ సిల్వర్,హేమంత్ 100 మీటర్స్ బ్యాక్ స్ట్రోక్ బ్రాంజ్ పల్నాడు జిల్లా కార్యదర్శి సుబ్బారెడ్డి విజేతలకు టీం మెంబెర్స్ కు మెడల్స్, సర్టిఫికెట్ అందజేసి వారిని అభినందించారు.

కర్నూల్ సిమ్మింగ్ కోచ్ నటరాజ్ రావు, కర్నూల్ ఆక్వాటిక్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరసింహ చారి, రాము యాదవ్, ట్రెజరర్ పి. దస్తగిరి, జిల్లా సహాయ కార్యదర్శి కే. రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు శివరాజ్, వెంకటేశ్వర్లు, రవి, అబ్రతయ్య, రాఘవేంద్ర, శివ, తదితరులు అభినందించారు

# పౌలినీకి స్విటోలినా షాక్

## క్వార్టర్స్‌కు స్వియటెక్, సబలెంక, అల్కారజ్

పారిస్: ఫ్రెంచ్ ఓపెన్‌లో డిఫెండింగ్ చాంపియన్ స్వియటెక్, టాప్ సీడ్ సబలెంక క్వార్టర్స్‌కు చేరుకున్నారు. అయితే, గతేడాది రన్నరప్ జాస్మిన్ పౌలీనికి 13వ సీడ్ స్విటోలినా షాకిచ్చింది. మ్యాచ్ పాయింట్ నుంచి మలుపుతిప్పిన ఉక్రెయిన్ భామ స్విటోలినా 4-6, 7-6(6), 6-1తో నాలుగో సీడ్ పౌలినీపై అద్భుత విజయంతో ముందంజ వేసి క్వార్టర్స్ చేరింది. మరో ప్రీక్వార్టర్స్‌లో స్వియటెక్ 1-6, 6-3, 7-5తో 13వ సీడ్ రిబకినాపై నెగ్గింది. సబలెంక 7-5, 6-3తో 16వ సీడ్ అనిసిమోవాపై, 8వ సీడ్ క్విన్‌వెన్ జాంగ్ 7-6(5), 1-6, 6-3తో సమ్‌సనోవాపై గెలిచారు. పురుషుల సింగిల్స్‌లో రెండో సీడ్ కార్లోస్ అల్కారజ్ 7-6(8), 6-3, 4-6, 6-4తో 13వ సీడ్ బెన్ షెల్టన్‌పై, 12వ సీడ్ టామీ పాల్ 6-3, 6-3, 6-3తో అలెక్సీ పాపిరన్‌పై గెలిచి క్వార్టర్స్‌లో ప్రవేశించారు.

బోపన్న, యుకీ అవుట్: పురుషుల డబుల్స్‌లో భారత ఆటగాళ్లు రోహన్ బోపన్న, యుకీ భాంబ్రీ మూడో రౌండ్‌లోనే నిష్క్రమించారు.



# భారత అథ్లెట్ల జోరు..





### పసిడితో మెరిసిన తెలుగమ్మాయి నందిని
### గుల్వీర్‌కు రెండో గోల్డ్,
### హైజంప్‌లో పూజకు స్వర్ణం

ఆసియా అథ్లెటిక్స్ 26వ చాంపియన్‌షిప్‌లో భారత్ జోరు కొనసాగుతోంది. శుక్రవారం నాలుగో రోజు కూడా భారత అథ్లెట్లు పతకాల పంట పండించారు. తెలుగమ్మాయి అగసర నందిని మహిళల హెప్టాథ్లాన్ ఈవెంట్‌లో స్వర్ణంతో మెరిసింది.

మరోవైపు పురుషుల 5000 మీటర్ల స్టీపుల్‌చేజ్‌లో భారత స్టార్ స్ప్రింటర్ గుల్వీర్ సింగ్, మహిళల హై జంప్‌లో పూజ బంగారు పతకాలు కైవసం చేసుకున్నారు.మరో స్టార్ అథ్లెట్ పారుల్ చౌదరీ మహిళల 3000మీ స్టీపుల్‌చేజ్‌లో రజతం గెలుచుకుంది. దీంతో నాలుగో రోజు ముగిసే సరికి భారత్ ఓవరాల్‌గా 8 గోల్డ్ మెడల్స్‌తో పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో నిలిచింది.
చైనా 15 స్వర్ణాలతో అగ్ర స్థానంలో కొనసాగుతుండగా.. జపాన్ 4 పసిడిలతో మూడో స్థానంలో ఉంది.

కాగా, దక్షిణ కొరియాలోని గుమీలో జరుగుతున్న ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్‌కు చెందిన నందిని మహిళల హెప్టాథ్లాన్ ఈవెంట్‌లో మొత్తం 5,941 పాయింట్లతో టాప్ ప్లేస్‌లో నిలిచి పసిడిని ముద్దాడింది. దీంతోపాటు ఈ ఘనత సాధించిన మూడో భారత మహిళా అథ్లెట్‌గా కూడా తెలుగమ్మాయి రికార్డు సృష్టించింది.
మహిళల హెప్టాథ్లాన్ ఈవెంటోలో నందిని కంటే ముందు సోమా బిస్వాస్ (2005), స్వప్న బర్మన్ (2017) ఇద్దరే ఏషియన్ చాంపియన్‌షిప్‌లో బంగారు పతకాలు సాధించారు.

మరోవైపు పురుషుల 5000 మీటర్ల స్టీపుల్‌చేజ్ ఫైనల్లో గుల్వీర్ సింగ్ 13:24.77 సెకన్లలో రేసును ముగించి అగ్ర స్థానంతో స్వర్ణం గెలుచుకున్నాడు. దీంతో పాటు 2015 ఎడిషన్‌లో మొహమద్ అల్ గర్నీ (ఖతర్) నమోదు చేసిన 13:34.47సె. ఆల్‌టైమ్ రికార్డును తాజాగా గుల్వీర్ బద్దలు కొట్టాడు.

అలాగే ఈ ఎడిషన్‌లో గుల్వీర్‌కు ఇది రెండో గోల్డ్ మెడల్. అంతకుముందు 10000 మీటర్ల స్టీపుల్‌చేజ్‌లోనూ ఇతడు విజేతగా నిలిచాడు. కాగా, 5000మీ పోటీలో థాయ్‌లాండ్‌కు చెందిన కీరన్ టుంటివాట్ 13:24.97 సెకన్లతో రెండో స్థానంలో నిలిచి రజతం సొంతం చేసుకోగా.. జపాన్‌కు చెందిన నగియా మోరి 13:25.06సె.తో మూడో స్థానంలో నిలిచి కాంస్యం దక్కించుకున్నాడు.

మరోవైపు మహిళల 3000మీ స్టీపుల్‌చేజ్‌లో మరో భారత స్టార్ అథ్లెట్ పారుల్ చౌదరీ 9:12.46 సెకన్ల ప్రదర్శనతో సిల్వర్ మెడల్ సొంతం చేసుకుంది. దీంతో పాటు తన పాత వ్యక్తిగత రికార్డును కూడా మెరుగుపర్చుకుంది.

ఇక మహిళల హై జంప్ ఈవెంట్‌లో 18 ఏళ్ల యువ అథ్లెట్ పూజా సింగ్ 1.89 మీటర్ల రికార్డు ప్రదర్శనతో పసిడి పతకాన్ని కైవసం చేసుకుంది. 2000 తర్వాత హైజంప్ ఈవెంట్‌లో భారత్‌కు ఇదే తొలి గోల్డ్ కావడం విశేషం. కాగా, ఈ పోటీలో ఉజ్బెకిస్తాన్ అథ్లెట్ (1.86మీ) సిల్వర్, కజకిస్తాన్ అథ్లెట్ బ్రౌన్జ్ మెడల్ దక్కించుకున్నారు.

# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూన్ 1 / అక్షరం న్యూస్ - :**

జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. కొత్తగూడెం ప్రగతి మైదానంలో జరిగే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా చేపట్టవలసిన కార్యక్రమాలపై అన్ని శాఖల అధికారులతో టెలికాన్ఫిరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆయా శాఖల వారీగా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖల సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు పురస్కరించుకొని ఉదయం 9.45 నిమిషములకు గంటలకు ప్రగతి మైదానంలో అమరవీరులకు నివాళులర్పించి, జాతీయ పతాక ఆవిష్కరణ పోలీసుల గౌరవ వందనం ఉంటుందని తెలిపారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిభబింభించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి అన్నారు. అనంతరం ముఖ్య అతిథి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార మరియు చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరావు జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో అమలు చేసిన, చేయనున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రసంగిస్తారని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై శకటాలను ప్రదర్శించబడతాయి అని తెలిపారు. అన్ని శాఖలు ఆ శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.సాయంత్రం నాలుగు గంటలకు ఐదు నియోజకవర్గాలలో తెలంగాణ సాంప్రదయాలు ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు, నియోజకవర్గ అభివృద్ధిపై సందేశాలు వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమాలకు స్థానిక ప్రజాప్రతినిధులను ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడంతో పాటు ఎలాంటి ఇబ్బందులకు ఆస్కారం లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



రెవెన్యూ సదస్సులు సమర్థవంతంగా నిర్వహించాలి..

జూన్ 3వ తేదీ నుంచి 20 వరకు గ్రామాల వారీగా చేపట్టనున్న రెవెన్యూ సదస్సులను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.
ప్రతీ మండలంలో నిర్వహించే సదస్సులపై రెండు రోజుల ముందుగా ఆయా గ్రామాలకు సమాచారం ఇవ్వాలని, అప్లికేషన్ తో పాటు ఇవ్వాల్సిన పత్రాలపై సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సదస్సులు నిర్వహించాలని తెలిపారు. సదస్సులు నిర్వహించే చోట హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని, అప్లికేషన్ ఫారాలు ఇతర కావాల్సిన సామగ్రిని అందుబాటులో ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. అప్లికేషన్ పూర్తిగా పక్కా సమాచారంతో నింపాలని తెలిపారు.

ఆ వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూముల పరిరక్షించాలని స్పష్టం చేశారు. భూములకు సంబంధించి వచ్చే అప్లికేషన్ వివరాలు ఒక రిజిస్టర్ ఏర్పాటు చేసి దానిలో నమోదు చేయాలని పేర్కొన్నారు. అప్లికేషన్ లు ప్రతి అంశం చక్కగా రాయాలని అప్లికేషన్ స్వీకరించిన తర్వాత దరఖాస్తుదారులకు రిసీవ్డ్ కాఫీ అందజేయాలని, వారి కోసం ప్రత్యేకంగా సిబ్బంది నియమించి రాయించాలని సూచించారు. అందరూ సమన్వయంతో పనిచేసే సదస్సులను విజయవంతం చేయాలని సూచించారు.

# పాలకేంద్రం డైరెక్టర్ల ఎన్నిక

## అధ్యక్షుడిగా చింతపూల సాయన్న

కరీంనగర్/చిగురుమామిడి/ జూన్ 01 (అక్షరం న్యూస్)



చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామంలోని కరీంనగర్ డెయిరీ పాల ఉత్పత్తిదారుల సంస్థలో ఎన్నికల అధికారి కూన సంపత్ ఆధ్వర్యంలో ఓటింగ్ ద్వారా ఇద్దరు డైరెక్టర్లను ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికలో చేల్పూరి సదానందం, చింతపూల సాయన్న గెలుపొందగా, గత సంవత్సరం అధ్యక్షుడిగా చింతపుల సాయన్న రెండు సంవత్సరాలు కొనసాగా ఉండగా, తన డైరెక్టర్ పదవి కాలం పూర్తికాగా, ఎన్నికల్లో గెలుపొంది, మరో సంవత్సరం పాటు అధ్యక్షత పదవిని కొనసాగనున్నట్లు, రూట్ సూపర్వైజర్ తెలిపారు.పాలకేంద్రంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హుస్నాబాద్ ఎంసిసి మేనేజర్ చింతపూల నాగయ్య హాజరై...ఈ సందర్భంగా మేనేజర్ నాగయ్య మాట్లాడుతూ.. రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమలను పెంపొందించుకొని మరింతగా అభివృద్ధి సాధించాలని అన్నారు. అనంతరం గెలపొందిన చింతపూల సాయన్నను,చేల్పూరి సదానందములను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. తమపై నమ్మకంతో తమను ఎన్నుకున్న పాల ఉత్పత్తిదారులకు వారు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రూట్ సూపర్వైజర్ అప్పల మల్లయ్య, డైరెక్టర్లు చింతపూల సాయిలు, లక్ష్మయ్య, హనుమల్ల రాజిరెడ్డి,వీర్ల సుగుణ,పోతరవేణి మహేష్, తీగల దశరథం,పాల ఉత్పత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అంకమ్మ తల్లి జాతర సమన్వయంతో చేసుకోవాలి డిఎస్పి అబ్దుల్ రెహమాన్ .

**భద్రాది కొత్తగూడెం / జూన్ 1 / సుజాతనగర్ / అక్షరం న్యూస్ -**

: సుజాతనగర్ మండలంలోని రాఘవపురం గ్రామంలో
అంకమ్మ తల్లి జాతర ఎలాంటి వివాదాలు లేకుండా అందరూ సమన్వయంతో చేసుకోవాలని కొత్తగూడెం డి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో అంకమ్మ తల్లి రాఘవపురం కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కొత్తగూడెం డిఎస్పీ మాట్లాడుతూ ప్రజాశాంతికి భంగం కలిగించకుండా రాజకీయాలకు అతీతంగా పండగ వాతావరణంలా జాతర నిర్వహించుకోవాలని సూచించారు. గ్రామస్తులంతా సంతోషంగా సరదాగా జరుపుకోవాలని తెలిపారు. చట్టం ముందు అందరూ సమానులేనని ఏదైనా వివాదాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లేదా 100 కి డయల్ చేయాలని తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, వివాదాలు సృష్టించిన అలాంటి వారిపై చట్టపరమైన కట్టిన చర్యలు తీసుకుంటామని అన్నారు.జాతర బందోబస్తులో పోలీసులకు సహకరించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సిఐ రాయల వెంకటేశ్వర్లు , ఏ ఎస్సై రాఘవులు, వెంకటరెడ్డి, పోలీస్ సిబ్బంది అంకమ్మ తల్లి జాతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





# ఉత్తమ విద్యార్థిని శార్వాణికి ఎంపీ వద్దిరాజు సత్కారం

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూన్ 1 / అక్షరం న్యూస్ - : రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఉత్తమ విద్యార్థిని శార్వాణిని శాలువాతో సత్కరించారు. కొత్తగూడెం రామవరం 2 ఇంక్లైన్ వ్యాస్తవ్యులు, బీఆర్ఎస్ కు చెందిన తమ్మిశెట్టి అశోక్-నాగమణి దంపతుల కూతురు శార్వాణి ఇంటర్మీడియట్ ఎంపీసీ ప్రథమ సంవత్సరం పరీక్షల్లో 470 మార్కులకు గాను 460 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. కాగా, అశోక్ తన కూతురు శార్వాణిని వెంట తీసుకుని విద్యానగర్ వార్డ్ మెంబర్, ఆప్తమిత్రుడు గజ్జెల కృష్ణమూర్తితో పాటు ఎంపీ రవిచంద్రను ఆదివారం ఖమ్మంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శార్వాణి సాధించిన మార్కుల గురించి ఎంపీ రవిచంద్ర తెలుసుకుని ఆమెను హృదయపూర్వకంగా అభినందిస్తూ శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు. ఆ తర్వాత అశోక్, కృష్ణమూర్తిలు ఎంపీ వద్దిరాజును శాలువాతో సన్మానించారు.

# సెంట్రల్ లైటింగ్ డివైడర్ పనులను పరిశీలించిన రేగా కాంతారావు .



**భద్రాద్రి కొత్తగూడెం / అశ్వాపురం / జూన్ 1 / అక్షరం న్యూస్ -**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలో గత బి.ఆర్.ఎస్ హయాంలో మంజూరైన సుమారు 4 కోట్ల రూపాయల వ్యయంతో జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ మరియు డివైడర్ పనులను పరిశీలించి నాన్యమైన వస్తువులు పరికరాలు వినియోగించాలని సూచించినా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ పినపాక శాసనసభ్యులు. ఈ కార్యక్రమం లో అశ్వాపురం మండల బి.ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్,మాజీ ఎంపీపీ కొల్లు మల్లరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, జాలే రామకృష్ణారెడ్డి, ఈదర సత్యనారాయణ, కుర్రి నాగేశ్వరరావు, నూకరపు రమేష్, ముద్దందుల కృష్ణ, చిలక వెంకటరమయ్య, చుంచు రామ్మూర్తి, ఎం వెంకటేశ్వర్లు, మండల యువజన అధ్యక్షులు గద్దాల రామకృష్ణ, బూర్గంపాడు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుంపెనా శ్రీను, తూము చిన్న రాఘవులు, చావా వీర రాఘవులు, దావా వీరస్వామి,శివారపు డాక్టర్ బాబు, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు గజ్జి లోహిత్ యాదవ్, శేఖర్, అశోక్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బుద్ధ విగ్రహం ఆవిష్కరణ.



**సంగారెడ్డి/ రాయికోడ్/ జూన్2/ అక్షరం న్యూస్:-**

బుద్ధం శరణం గచ్ఛామి.. ధర్మం శరణం గచ్ఛామి.. సంఘం శరణం గచ్ఛామి.. అంటూ బౌద్ధ మత గురువుల ప్రత్యేక ప్రార్థనలతో ఆదివారం నాడు సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం ఇటికేపల్లి గ్రామంలో గౌతమ బుద్ధుని విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బౌద్ధ మత గురువులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. విగ్రహ ఆవిష్కరణ తర్వాత ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు మరియు గ్రామస్తులు మాట్లాడుతూ శాంతికి చిహ్నమైన బుద్ధుడి విగ్రహం గ్రామంలో ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. అలాగే సమాజ హితం కోసం సర్వసుఖాలను త్యాగం చేసిన మహోన్నతుడు గౌతమ బుద్ధుడు అని కొనియాడారు.మానవ వికాసానికి హేతుబద్ధమైన గొప్ప జీవన మార్గాన్ని ఆయన ప్రపంచానికి అందించారని కీర్తించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మారుతీ, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కె.శంకర్, పీపాడ్పల్లి మాజీ సర్పంచ్ రవీందర్, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ ఇమ్మయ్య, బౌద్ధ బిక్షు అనిల్, మాజీ ఎంపీటీసీ ఉప్పరి పండరి, మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి, మాజీ సర్పంచ్ ప్రవీణ్ కుమార్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు రాజు, మచ్చేందర్, పెంటయ్య గ్రామస్తులు మరియు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయ పునఃప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెంకటరావు



**భద్రాచలం జూన్ 1 (అక్షరం న్యూస్)**

పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో పునః ప్రారంభోత్సవ వేడుకలు ఆదివారం ప్రారంభం కాగా ఈ వేడుకకు ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ఆలయ పునః ప్రారంభాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించి, భక్తులకోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను ప్రశంసించారు.
ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు జూన్ 6వ తేదీన జరగబోయే విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యేని ఆహ్వానించారు.
కార్యక్రమ అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పట్టణ ప్రముఖులు, కాలనీ నివాసితులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609